ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్ చానల్

ప్రజా గొంతుక ఛానల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

Contact
9948686969,9676333440

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 239 (కాంప్లిమెంటరీ కాపీ) 17-5 - 2024 పేజీలు : 12

Digital Edition

BRS
YSRCP
ఎవరు గెలుస్తారు?

అన్నా.. ఎవరు గెలుస్తరే..?

హైదరాబాద్, మే 16: ప్రభుత్వ కార్యాలయాలు.., ప్రైవేట్ సంస్థలు.., నలుగురు ఎక్కడ కలిసినా ఒకటే చర్చ. అన్నా, ఎన్నికలు ఎలా జరిగాయి..? ఫలితాలు ఎలా ఉండబోతున్నాయి..? ఏ నియోజకవర్గంలో ఎవరు గెలువబోతున్నారు..? ఏ పార్టీకి ఎన్ని స్థానాలొస్తాయి..? సాధారణ పౌరుల నుంచి ఉన్నతాధికారుల వరకు రాజకీయాలపై ఆసక్తి ఉన్న చాలామంది ఎన్నికల ఫలితాలపై ఆరా తీస్తున్నారు. ఎక్కడ ఎవరు గెలిచే అవకాశముంది..? ఫలానా అభ్యర్థి పరిస్థితి ఏంటి..? ఏ నియోజకవర్గంలో ఏ పార్టీల మధ్య పోటీ ఉందన్నది చర్చిస్తున్నారు. ఇందులో కొందరు సమాచారం తెలుసుకునేందుకు ప్రయత్నిస్తుండగా.. ఇంకొందరు తమకు తోచిన అభిప్రాయం చెబుతున్నారు. స్నేహితులు, బంధువులకు ఫోన్ చేసి మీ దగ్గర ఏ పార్టీ గెలిచే అవకాశం ఉంది..? మీరెవరికి ఓటు వేశారని తెలుసుకుంటున్నారు. వివరాలు 2లో

హైదరాబాద్‌లో భారీ వర్షం..
బయటకు రావొద్దు.. జీహెచ్ఎంసీ హెచ్చరిక

హైదరాబాద్‌లో మారిన వాతావరణం.. పలు ప్రాంతాల్లో వర్షం..

ఒక రోజు వర్షం.. రెండు రోజులు ఎండ.. మరో రెండు రోజులు ఉక్కపోత.. ఆపై మళ్లీ వర్షం.. ఇదీ ప్రస్తుతం హైదరాబాద్‌లో నెలకొన్న వాతావరణ పరిస్థితి. గతం వారం రోజులుగా వర్షం, ఎండ, ఉక్కపోత గ్యాప్ ఇచ్చి మరీ వస్తున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా మారింది. నగరమంతా చల్లటి వాతావరణం నెలకొంది. నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిలింనగర్, కర్మన్‌ఘాట్, చంపాపేట్, ఎల్బీనగర్, నాగోల్‌లో వర్షం కురుస్తోంది. ఈ ప్రాంతాలతో పాటు.. దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి, సైదాబాద్, సంతోష్‌నగర్, మలక్‌పేట్ పరిసర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. వివరాలు 2లో

ఢిల్లీకి చేరుకున్న ఏపీ సీఎస్, డీజీపీ.. కాసేపట్లో ఈసీ ముందుకు!

ఏపీలో హింసాత్మక ఘటనలపై ఈసీ ఆగ్రహం

హింసను అరికట్టడంలో సీఎస్, డీజీపీ విఫలమయ్యారన్న ఈసీ

ఢిల్లీకి వచ్చి వివరణ ఇవ్వాలని సమన్ల జారీ

ఏపీ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఢిల్లీకి చేరుకున్నారు. కాసేపట్లో అశోకా రోడ్డులోని ఏపీ భవన్ కు వారు చేరుకోనున్నారు. వివరాలు 2లో

తెలంగాణ ప్రభుత్వం వద్ద ఖజానా లేదు..

ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితి:

కొండా విశ్వేశ్వర్ రెడ్డి

కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అసాధ్యమైన హామీలేనని వ్యాఖ్య

రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని మండిపాటు

రైతుల రుణమాఫీకి రూ.32వేల కోట్లు అవసరమవుతాయని... అది సాధ్యమయ్యే పనేనా? అని ప్రశ్న

వివరాలు 2లో

రుణమాఫీ
ధాన్యం కొనుగోళ్లపై
సీఎం కీలక
ఆదేశాలు

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా రైతు రుణమాఫీపై అధికార, ప్రతిపక్షల పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. దమ్ముంటే రూ.2 లక్షల హామీ చేయాలంటూ మాజీ హరీష్‌రావు, సీఎం రేవంత్ రెడ్డి సవాలు విసిరారు. వివరాలు 2లో

చరిత్ర సృష్టించబోతున్నాం..
ప్రశాంత్ కిశోర్ ఆలోచించలేనన్ని సీట్లు గెలుస్తాం: ఐప్యాక్ టీంతో జగన్

ఐప్యాక్ కార్యాలయానికి వెళ్లిన జగన్

ఐప్యాక్ ప్రతినిధులతో అరగంట సేపు భేటీ

ఎన్నికల తర్వాత యావత్ దేశం మనవైపు చూస్తుందని వ్యాఖ్య

ఏపీలో వైసీపీ మరోసారి ప్రభంజనం సృష్టించబోతోందని సీఎం జగన్ అన్నారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి రాబోతోందని చెప్పారు. వివరాలు 2లో

కాంగ్రెస్ ప్రభుత్వంపై తక్కువ సమయంలోనే వ్యతిరేకత వచ్చింది: ఈటల రాజేందర్

దేశ ప్రజలకు నాయకత్వం వహించే సత్తా బీజేపీకి మాత్రమే ఉందని వ్యాఖ్య

దేశంలో ఎక్కడకు వెళ్లినా మోదీ కావాలని అంటున్నారన్న ఈటల

తెలంగాణ యువత ప్రధాని మోదీ పట్ల ఆకర్షితులయ్యారన్న ఈటల

కాంగ్రెస్ ప్రభుత్వంపై తక్కువ సమయంలోనే వ్యతిరేకత వచ్చిందని బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. వివరాలు 2లో

ఢిల్లీ హైకోర్టులో ఎమ్మెల్సీ కవిత మరో బెయిల్ పిటిషన్

–సీబీఐ నమోదు చేసిన కేసులో

బెయిల్ ఇవ్వాలని వినతి

మధ్యాహ్నం 12:30 గంటలకు విచారణ

చేపట్టనున్న న్యాయస్థానంఇప్పటికే ఈడీ నమోదు చేసిన కేసులో బెయిల్ పిటిషన్ దాఖలుఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో ప్రమేయమున్నట్లు ఆరోపిస్తూ ఈడీ, సీబీఐ అరెస్టు చేసిన నేపథ్యంలో బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వివరాలు 2లో

అన్నా.. ఎవరు గెలుస్తరే..?

హైదరాబాద్, మే 16: ప్రభుత్వ కార్యాలయాలు.., ప్రైవేట్ సంస్థలు.., నలుగురు ఎక్కడ కలిసినా ఒకటే చర్చ. అన్నా, ఎన్నికలు ఎలా జరిగాయి..? ఫలితాలు ఎలా ఉండబోతున్నాయి..? ఏ నియోజకవర్గంలో ఎవరు గెలువబోతున్నారు..? ఏ పార్టీకి ఎన్ని స్థానాలొస్తాయి..? సాధారణ పౌరుల నుంచి ఉన్నతాధికారుల వరకు రాజకీయాలపై ఆసక్తి ఉన్న చాలామంది ఎన్నికల ఫలితాలపై ఆరా తీస్తున్నారు. ఎక్కడ ఎవరు గెలిచే అవకాశముంది..? ఫలానా అభ్యర్థి పరిస్థితి ఏంటి..? ఏ నియోజకవర్గంలో ఏ పార్టీల మధ్య పోటీ ఉందన్నది చర్చిస్తున్నారు. ఇందులో కొందరు సమాచారం తెలుసుకునేందుకు ప్రయత్నిస్తుండగా.. ఇంకొందరు తమకు తోచిన అభిప్రాయం చెబుతున్నారు. స్నేహితులు, బంధువులకు ఫోన్ చేసి మీ దగ్గర ఏ పార్టీ గెలిచే అవకాశం ఉంది..? మీరెవరికి ఓటు వేశారని తెలుసుకుంటున్నారు.

ప్రముఖులు పోటీ చేస్తోన్న నియోజకవర్గాలపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ప్రధానంగా సికింద్రాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, భువనగిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ స్థానాల్లో ఫలితం ఎలా ఉండబోతుందన్న దానిపై ఎక్కువ చర్చ జరుగుతోంది. ఆయా ప్రాంతాల్లో హోరాహోరీ పోరు ఉండడం.. సీనియర్ నేతలు పోటీ చేస్తుండడంతో గెలుపు ఎవరిదన్నది ప్రధానంగా చర్చిస్తున్నారు. ఇక ఏపీ ఎన్నికలు.. అక్కడి హింసాత్మక ఘటనలపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఎన్నికలంటే ఇంత హింస జరుగుతుందా..? ఇదేం వైపరీత్యం అని పలువురు పేర్కొంటున్నారు. కేంద్రంలో ఏ కూటమికి అవకాశం ఉంది..? ఉత్తర భారతదేశంలో ఏ పార్టీకి సీట్లు ఎక్కువగా వస్తాయి..? ఎవరికి తగ్గుతాయి..? దక్షిణాదిన తీర్పు ఎలా ఉండబోతుందన్న దానిపై ఎవరికి వారు అభిప్రాయం వెల్లడిస్తున్నారు. మొత్తంగా సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై చర్చ జోరుగా సాగుతోంది.

రుణమాఫీ
ధాన్యం కొనుగోళ్లపై
సీఎం కీలక
ఆదేశాలు

రైతులకు భారీ గుడ్ న్యూస్.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా రైతు రుణమాఫీపై అధికార, ప్రతిపక్షల పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. దమ్ముంటే రూ.2 లక్షల హామీ చేయాలంటూ మాజీ హరీష్‌రావు, సీఎం రేవంత్ రెడ్డి సవాలు విసిరారు. ఒకవేళ రుణమాఫీ చేస్తే.. తాను రాజీనామా చేసేందుకైనా సిద్ధమని ప్రకటించారు. అయితే, లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో బుధవారం రాత్రి మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉన్నతాధికారులతో సీఎం ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రుణమాఫీకి సంబంధించి విధివిధానాల రూపొందించాలని సూచించారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేసి తీరాల్సిందేనని సీఎం చెప్పినట్లుగా తెలుస్తోంది. అదేవిధంగా రానున్న నాలుగేళ్ల కాలంలో రైతు రుణమాఫీకి సంబంధించి మహారాష్ట్ర, రాజస్థాన్, ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన విధానాలను అధ్యయనం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

తెలంగాణ ప్రభుత్వం వద్ద ఖజానా లేదు.. ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితి: కొండా విశ్వేశ్వర్ రెడ్డి

%కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అసాధ్యమైన హామీలేనని వ్యాఖ్య
రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని మండిపాటు

రైతుల రుణమాఫీకి రూ.32వేల కోట్లు అవసరమవుతాయని... అది సాధ్యమయ్యే పనేనా? అని ప్రశ్నతెలంగాణ ప్రభుత్వం వద్ద ఖజానా లేదని... ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితులు నెలకొన్నాయని బీజేపీ నేత, చేవెళ్ల లోక్ సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అసాధ్యమైన హామీలే అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

రైతుల రుణమాఫీకి రూ.32వేల కోట్లు అవసరమవుతాయని... అది సాధ్యమయ్యే పనేనా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రేషన్ దుకాణాల్లో ఇప్పుడు ఇస్తున్న ఐదు కిలోల బియ్యానికి బదులు పది కేజీలు ఇస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చెబుతున్నారని... ఆయన కనీసం ఆలోచన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. 2047 కల్లా భారత్‌ను ప్రపంచపటంలో మొదటి స్థానంలో నిలబెట్టాలనే లక్ష్యంతో మోదీ పని చేస్తున్నారన్నారు.

హైదరాబాద్ వర్షాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచన
ఉదయ్ నగర్ ప్రాంతంలో వర్షం ధాటికి దెబ్బతిన్న నాలా
నాలా ప్రాంతాన్ని పరిశీలించిన మేయర్ విజయలక్ష్మి
%జవీ =వఝుత్ష్ర =వుుఎ తీవజఅవష శీఅ ఎఎవతీఝఝుు తీఝఅఅం

%హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. గురువారం సాయంత్రం సచివాలయంలోని అన్ని విభాగాల అధికారులతో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

హైదరాబాద్‌లో భారీ వర్షం కురుస్తుండటంతో పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. ఆర్టీసీ క్రాస్ రోడ్స్, బంజారాహిల్స్, సచివాలయం, అమీర్ పేట, కూకట్‌పల్లి, హిమయత్ నగర్, బషీర్‌బాగ్ తదితర ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో మోకాలు లోతు వరకు నీరు నిలిచింది. నగరంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది.

దెబ్బతిన్న నాలాను పరిశీలించిన మేయర్ విజయలక్ష్మి

బంజారాహిల్స్‌లోని ఉదయ్ నగర్ ప్రాంతంలో వర్షం ధాటికి నాలా దెబ్బతింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి ఈ నాలా ప్రాంతాన్ని పరిశీలించారు. నాలా దెబ్బతిన్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

హైదరాబాద్‌లో మారిన వాతావరణం.. పలు ప్రాంతాల్లో వర్షం..

ఒక రోజు వర్షం.. రెండు రోజులు ఎండ.. మరో రెండు రోజులు ఉక్కపోత.. ఆపై మళ్లీ వర్షం.. ఇదీ ప్రస్తుతం హైదరాబాద్‌లో నెలకొన్న వాతావరణ పరిస్థితి. గతం వారం రోజులుగా వర్షం, ఎండ, ఉక్కపోత గ్యాప్ ఇచ్చి మరీ వస్తున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా మారింది. నగరమంతా చల్లటి వాతావరణం నెలకొంది. నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిలింనగర్, కర్మన్‌ఘాట్, చంపాపేట్, ఎల్బీనగర్, నాగోల్‌లో వర్షం కురుస్తోంది. ఈ ప్రాంతాలతో పాటు.. దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి, సైదాబాద్, సంతోష్‌నగర్, మలక్‌పేట్ పరిసర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది.

మరికాసేపట్లో నగరంలో పాటు జిల్లాల్లోనూ వర్షం..

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షం మరికాసేపట్లో నగరం వ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. భాగ్యనగరంలోనే కాదు.. తెలంగాణ వ్యాప్తంగా జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై తక్కువ సమయంలోనే వ్యతిరేకత వచ్చింది: ఈటల రాజేందర్

దేశ ప్రజలకు నాయకత్వం వహించే సత్తా బీజేపీకి మాత్రమే ఉందని వ్యాఖ్య
దేశంలో ఎక్కడకు వెళ్లినా మోదీ కావాలని అంటున్నారన్న ఈటల
తెలంగాణ యువత ప్రధాని మోదీ పట్ల ఆకర్షితులయ్యారన్న ఈటల

కాంగ్రెస్ ప్రభుత్వంపై తక్కువ సమయంలోనే వ్యతిరేకత వచ్చిందని బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... దేశ ప్రజలకు నాయకత్వం వహించే సత్తా బీజేపీకి మాత్రమే ఉందన్నారు. దేశంలో ఎక్కడకు వెళ్లినా మోదీ కావాలని అంటున్నారని పేర్కొన్నారు. పట్టభద్రులు కూడా మోదీ వైపే చూస్తున్నారన్నారు. నల్గొండ-ఖమ్మం-కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

తెలంగాణ యువత ప్రధాని మోదీ పట్ల ఆకర్షితులయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి 12 స్థానాలు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నల్గొండ స్థానం నుంచి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నామని జోస్యం చెప్పారు.

చరిత్ర సృష్టించబోతున్నాం.. ప్రశాంత్ కిశోర్ ఆలోచించలేనన్ని సీట్లు గెలుస్తాం: ఐప్యాక్ టీంతో జగన్

ఐప్యాక్ కార్యాలయానికి వెళ్లిన జగన్
ఐప్యాక్ ప్రతినిధులతో అరగంట సేపు భేటీ
ఎన్నికల తర్వాత యావత్ దేశం మనవైపు చూస్తుందని వ్యాఖ్య

ఏపీలో వైసీపీ మరోసారి ప్రభంజనం సృష్టించబోతోందని సీఎం జగన్ అన్నారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి రాబోతోందని చెప్పారు. గత ఎన్నికల కంటే వైసీపీ అధిక సీట్లలో గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. మనం చరిత్ర సృష్టించబోతున్నామని చెప్పారు. విజయవాడ బెంజ్ సర్కిల్ లో ఉన్న ఐప్యాక్ కార్యాలయానికి జగన్ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల ఫలితాలను అంచనా వేశారు. దాదాపు అరగంట సేపు ఐప్యాక్ ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

గత ఎన్నికల్లో 151 అసెంబ్లీ సీట్లు, 22 ఎంపీ సీట్లను గెలిచామని... ఈసారి అంతకన్నా ఎక్కువ సీట్లు గెలుస్తామని జగన్ అన్నారు. ప్రశాంత్ కిశోర్ ఆలోచించలేనన్ని సీట్లు మనకు వస్తాయని చెప్పారు. జూన్ 4వ తేదీన వచ్చే ఫలితాల తర్వాత యావత్ దేశం మనవైపు చూస్తుందని అన్నారు. వచ్చే ప్రభుత్వంలో ప్రజలకు మరింత మేలు చేద్దామని చెప్పారు. రానున్న రోజుల్లో వైసీపీ, ఐప్యాక్ ప్రయాణం ఇలాగే ముందుకు సాగుతుందని అన్నారు. ఎన్నికల్లో వైసీపీ కోసం ఐప్యాక్ పొలిటికల్ కన్సల్టెంట్ గా పని చేసిన సంగతి తెలిసిందే.

ఢిల్లీకి చేరుకున్న ఏపీ సీఎస్, డీజీపీ.. కాసేపట్లో ఈసీ ముందుకు!

ఏపీలో హింసాత్మక ఘటనలపై ఈసీ ఆగ్రహం
హింసను అరికట్టడంలో సీఎస్, డీజీపీ విఫలమయ్యారన్న ఈసీ
ఢిల్లీకి వచ్చి వివరణ ఇవ్వాలని సమన్ల జారీ

ఏపీ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఢిల్లీకి చేరుకున్నారు. కాసేపట్లో అశోకా రోడ్డులోని ఏపీ భవన్ కు వారు చేరుకోనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు ఈసీ కార్యాలయానికి వెళ్లనున్నారు. పోలింగ్ రోజున, ఆ తర్వాత ఏపీలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలపై ఈసీకి వివరణ ఇవ్వనున్నారు.

ఎన్నికల తర్వాత పల్నాడు, తిరుపతి, తాడిపత్రి సహా పలు చోట్ల జరిగిన హింసాత్మక ఘటనలపై ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. హింసను ఎందుకు కట్టడి చేయలేకపోయారని ప్రశ్నించింది. హింసను అరికట్టడంలో సీఎస్, డీజీపీలు విఫలమయ్యారని మండిపడింది. తమ ముందు వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఇద్దరికీ సమన్లు జారీ చేసింది. హింసను నియంత్రించడంలో విఫలం కావడానికి కారణాలు, దాడులను ముందుగా ఊహించలేకపోవడానికి కారకులు ఎవరనేది వివరించాలని సమన్లలో స్పష్టం చేసింది. హింసకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరించాలని పేర్కొంది. ఏపీ పరిస్థితులపై చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ప్రత్యేక దృష్టిని సారించారని తెలిపింది.

ఢిల్లీ హైకోర్టులో ఎమ్మెల్సీ కవిత మరో బెయిల్ పిటిషన్

-సీబీఐ నమోదు చేసిన కేసులో బెయిల్ ఇవ్వాలని వినతి
మధ్యాహ్నం 12:30 గంటలకు విచారణ చేపట్టనున్న న్యాయస్థానం
ఇప్పటికే ఈడీ నమోదు చేసిన కేసులో బెయిల్ పిటిషన్ దాఖలు

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో ప్రమేయమున్నట్లు ఆరోపిస్తూ ఈడీ, సీబీఐ అరెస్టు చేసిన నేపథ్యంలో బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

ఆమె వేసిన బెయిల్ పిటిషన్ ను ఢిల్లీలోని ట్రయల్ కోర్టు తోసిపుచ్చడం తెలిసిందే. దీంతో ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

ఇప్పటికే ఈడీ నమోదు చేసిన కేసులో బెయిల్ ఇవ్వాలని పిటిషన్ వేసిన కవిత సీబీఐ నమోదు చేసిన కేసులోనూ బెయిల్ ఇవ్వాలని కోరుతూ గురువారం మరో పిటిషన్ వేశారు.

ఈ పిటిషన్ పై మధ్యాహ్నం 12:30 గంటలకు విచారణ జరగనుంది. ఈడీ కేసులో బెయిల్ పిటిషన్ పై విచారణను ఢిల్లీ హైకోర్టు ఈ నెల 24కు వాయిదా వేసింది.

ఎస్ కే ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఎస్ కే ఎస్ చారిటబుల్ ట్రస్ట్ వారు యేటేటా ప్రతిభకలిగిన విద్యార్థులకు అందించే ప్రతిభా పురష్కారాలను చారిటబుల్ ట్రస్ట్ వారు బుధవారం స్థానిక గ్రంధాలయం ఆవరణలోఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. ఎస్ కే ఎస్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు షేక్ షాజహాన్ ట్రస్ట్ ఉద్దేశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ మీడియట్,10వ తరగతి 2023-20024సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 52మందికి నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీద కోదండరామయ్య, రౌతు నర్సింహారావు, విజ్ఞాన్ విద్యాలయం ప్రధానోపాధ్యాయులు వర్మ, గురుదేవ్ విద్యాలయం ప్రధానోపాధ్యాయులు హెచ్ జి వి ప్రసాద్, నీలి నందు ఎస్ కే ఎస్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరిని అలరించాయి.

శ్రీ రేణుకా ఎల్లమ్మ గార్మెంట్స్ : క్లాత్ ఎంపోరియం ప్రారంభోత్సవం

హాజరై రిబ్బన్ కట్ చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్/నల్లగొండ జిల్లా/ నాగార్జునసాగర్ నియోజకవర్గం/ తిరుమలగిరి/నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలం, కొంపల్లి గ్రామవాస్తవ్యులు అయినటువంటి జంగాల సైదులు -నాగమణి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తదనంతరం పాండురంగా రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించిన జంగాల సైదులు మరియు వారి సతీమణి నాగమణి వీరితో పాటు తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ యంపిపి, తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,మూడవ వార్డు మెంబర్ జినకల యాదయ్య, జంగాల చెన్నయ్య,కాశీమల్ల గీత,బిపిఆర్ %ం%వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, అబ్దుల్ కరీం, గజ్జల శివానంద రెడ్డి, ఇస్రం లింగస్వామి,పొలోజు రమేష్ చారి మరియు తదితరులు పాల్గొన్నారు...

రాష్ట్రంలోని రైతులు పండించిన అన్ని రకాల వడ్లకు 500 బోనస్ వెంటనే ఇవ్వాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/

నాగార్జున సాగర్ నియోజక వర్గం కెసిఆర్ పిలుపు మేరకు రాష్ట్రము లోని రైతులు పండించిన అన్ని రకాల వడ్ల కు 500రూపాయలు బోనస్ వెంటనే ఇవ్వాలి అని రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అధితి గా ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి మరియు బి ఆర్ ఎస్ హాలియా పట్టణ నాయకులు వడ్డే సతీష్ రెడ్డిమరియు అన్ని మండలాలపార్టీ అధ్యక్షులు మరియు మాజీ మార్కెట్ ఛైర్మెన్ లు మరియు హాలియా కౌన్సిలర్లు మరియు ముఖ్య కార్యకర్తలు ఉద్యమకారులు పాల్గొన్నారు.

నర్సింగ్ గిరి కుటుంబాన్ని పరామర్శించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం

ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి కింద పడి చనిపోయిన నర్సింగ్ గిరి కుటుంబాన్ని పరామర్శించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్, బుసిరెడ్డి పాండురంగారెడ్డి నల్లగొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం,అనుముల మండలం,పాలెం గ్రామ వాస్తవ్యులైన నర్సింగ్ గిరి తండ్రి మల్లయ్య,తల్లి సైదమ్మ 10సంవత్సరాల క్రితం తల్లితండ్రులను కోల్పోయిన నర్సింగ్ గిరి కి ఇద్దరు అక్కలు, ఒక తమ్ముడు ఉన్నారు. తల్లి తండ్రి చనిపోయిన తర్వాత గిరి మరియు వాళ్ళ తమ్ముడు తన పెద్దక్క కాట్నం నాగమ్మ దగ్గర జీవనం కొనసాగిస్తున్నారు. నిరుపేదలైన గిరి కళ్ళు గీసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కింద పడి మరణించడం జరిగింది. చేతికొచ్చిన తమ్ముడు అకస్మాత్తుగా మరణించడంతో తన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందచేసిన లిబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాండురంగారెడ్డి తో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,మాజీ యంపిపి,తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కూన్ రెడ్డి సంతోష్ రెడ్డి, గడ్డం సజ్జన్, అబ్దుల్ కరీం,ఇస్రం లింగస్వామి,గజ్జల శివానంద రెడ్డి,పొలోజు రమేష్ చారి,గజ్జల నాగార్జున రెడ్డి,గడ్డం సజ్జన్,రామకృష్ణారెడ్డి గ్రామస్తులు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు....

జూన్ 2 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్

-రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్

హైదరాబాద్ మే 16 ప్రజా గొంతుక..బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ గ్యారంటీలలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకొని జూన్.2. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా. ఉద్యమకారులకు 250 .గజాల. ఇంటి స్థలం తో పాటు తెలంగాణ సమరయోధులుగా తెలంగాణ సాధకులుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని గురువారం హైదరాబాదులో బషీర్ బాగ్. ప్రెస్ క్లబ్.లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్. ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించ నందున ఆ ప్రభుత్వాన్ని బొంద పెట్టామని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పడంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి ప్రభుత్వ ఏర్పాటులో తెలంగాణ ఉద్యమకారులు కీలకపాత్ర పోషించార్రని ఆయన అన్నారు అలాగే మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉద్యమకారుల ఫోరం మద్దతు ఇచ్చి. ఉద్యమకారులు అహర్నిశలు కష్టపడ్డారు అని అన్నారు.. బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా ఉద్యమకారులను మోసం చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మోసం చేయవద్దని వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను జూన్ 2 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 250. గజాల ఇంటి స్థలముతో పాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తూ అలాగే తెలంగాణ రాష్ట్ర సాధకులుగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాలు మండలాలు తిరిగి ఉద్యమకారుల డాక్యుమెంటరీ తయారు చేస్తున్నామని ఆయన అన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు పి జ్యోతి రెడ్డి వెంకటేశ్వర్లు కొంతం యాదిరెడ్డి శ్యామల నరేందర్ జోగు అంజయ్య. విష్ణువర్ధన్ వీరస్వామి. తదితరులు పాల్గొన్నారు..

రాహుల్ గాంధీ కోసం రాయ్ బరేలికి క్యూ కట్టిన టీ కాంగ్రెస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కోసం తెలంగాణ కాంగ్రెస్ నేతలంతా రాయ్ బరేలికి క్యూ కట్టారు. రాహుల్ గాంధీ రాయ్ బరేలి నుంచి బరిలోకి దిగిన విషయం తెలిసిందే.నేడు లేదా రేపు రాయ్ బరేలిలో ప్రచారానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. తెలంగాణ ఎన్నికలు ముగిసినందున రాయ్ బరేలిలో ప్రచారానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు వెళ్లారు. ఇప్పటికే రాహుల్ గాంధీకి మద్దతుగా సీతక్క, వీహెచ్ తదితరులు ప్రచారం మొదలు పెట్టారు. మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి బ్రదర్స్ శుక్రవారం రాయ్ బరేలి వెళ్లనున్నారు. రాజ్యసభ ఎంపీలు రేణుక చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ సైతం రాయ్ బరేలికి వెళ్లనున్నారు. రాహుల్ గాంధీ కోసం ప్రచారం చేయడానికి గురువారం ఉమ్మడి పాలమూరు మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కూచుకుంట్ల రాజేష్, మెగా రెడ్డి, సరిత తిరుపతయ్య బయల్దేరారు. తెలంగాణ ఎన్నికల్లో విజయానికి రాహుల్ గాంధీ కృషి చేశారు. ఇప్పుడు రాహుల్‌కి తెలంగాణ కాంగ్రెస్ నేతలు రిటర్న్ గిఫ్ట్ ఇస్తామంటున్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.చందు నాయక్, గిరి వర్ధన్ గౌడ్, మధు తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/నాగార్జున సాగర్ నియోజక వర్గం

ఈనెల 19 20 తేదీలలో

హైదరాబాదులో జరిగే మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య లు కోరారు. గురువారం మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనం? 10000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచి ఇవ్వాలని, అనేక సమస్యలతో వారు ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. ముందుగానే అప్పులు తెచ్చి సరుకులు కొని నెల అంతా వంట చేసే విద్యార్థులకు మెనూ ప్రకారం కమ్మని వంట పెడుతున్నారని, సక్రమంగా బిల్లులు రాక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం చొరవ తీసుకొని కచ్చితంగా ప్రతినెలా ఐదో తారీకు లోపల బిల్లులు చెల్లించేలా చూడాలని వారు కోరారు. కార్మికులకు ప్రమాద బీమా లేదని, వంట సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారని వారికి బీమా సౌకర్యం కల్పించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు బ్యాంకు ద్వారా పూచికత్తులేని రుణాలు అందించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి, వారికి డ్రెస్ కోడ్ ఇవ్వాలని, సామాజిక భద్రతతో పాటు, గుర్తింపు కార్డులు మంజూరు చేసి అధికారుల ఒత్తిడీలను అరికట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలలో మెనుకు తగ్గట్టుగా పాత్రలు లేవని బడ్జెట్లో సక్రమంగా నిధులు విడుదల చేసి మధ్యాహ్న భోజన కార్మికులను ఆదుకోవాలని వారుకోరారు. ఎప్పుడో పథకం ప్రారంభంలో వచ్చిన వంట పాత్రలని ఇంకా కొనసాగిస్తున్నారని, పాత్రల కొనుగోలుకు, ప్రభుత్వం ఇచ్చిన మేనుకు, పెరుగుతున్న ధరలకు వచ్చే బడ్జెట్ కు పొంతన లేకుండా పోయిందని, పాఠశాలలో ఉపాధ్యాయుల వేధింపులు ఎక్కువయ్యాయని వారు పేర్కొన్నారు. వంటకు సరిపడా అన్ని రకాల వస్తువులను సరుకులను ప్రభుత్వమే సరఫరా చేసి, కార్మికులకు కనీస వేతనం ?26000/ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజనం కార్మికుల మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు గా ఊటుకూరు వెంకటమ్మ, కందుల సైదమ్మ, కోశాధికారిగా ఒట్టుకోటి అంజమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మధ్యాహ్న భోజన కార్మికుల మండల కమిటీ సభ్యులుగా పెరిక జగదాంబ, సైదమ్మ, సుజాత, ఈదమ్మ, ఎల్లమ్మ, యాదగిరి, ప్రమీల, సునీత, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ అవగాహన ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్

ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా. చర్ల మండలం సత్య నారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్ దివ్య నయన ఆదేశాలతో గ్రామంలో డెంగ్యూ అవగాహన ర్యాలీ నిర్వహించాము.ప్రజలకు డెంగ్యూ జ్వరం రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన ర్యాలీ.నీటి నిల్వలు లేకుండా చూడడం, దోమలు వృద్ధి చెందకుండా చేయటం,దోమ తెరలు తప్పనిసరిగా వాడాలి,ఇంటి కిటికీలు,గుమ్మాలకు జాలీ అమర్చుకోవడం,ప్రతీ మంగళ వారం,శుక్ర వారం డ్రై డే పాటించడం,మురికి కాలువలో తేమీ ఫాస్ ద్రావణం చిలకరించడం.మొదలగు చర్యల ద్వారా మనండెంగ్యూ వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవచ్చును. ఈ కార్యక్రమంలో,డి.పి.ఎం.ఓ సత్య నారాయణ, పి. హెచ్.ఎన్.ఓ పద్మావతి,హెచ్.ఈ.ఓ బాబురావు,వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

కేసముద్రం మండలంలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

ప్రజా గొంతుక/ కేసముద్రం/ మే/ 16

రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలు అవలంభిస్తోందని గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కేసముద్రం టౌన్ లో మార్కెట్ రోడ్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. ఐదు వందల రూపాయల బోనస్ చెల్లిస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం టౌన్ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొమరం శ్రీనివాస్ మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సువాసిని దుర్గేష్ మాజీ మండల అధ్యక్షులు మోడ రవీంద్ర గౌడ్ ఊకంటి యాకోబు రెడ్డి భద్రయ్య చిర్ర ఏకాంతం కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి గౌడ్ భానోత్ వెంకన్న మిట్టగడుపుల మహేందర్ చంద్ర గోపి వీరబోయిన సుమన్ బుర్ర కుమార్ స్వామి పట్ల వెంకన్న రాము ఆంగోత్ మంగీలాల్ రమేష్ వంగాల అశోక్ తేజావత్ రాజేష్ ఇతరులు పాల్గొన్నారు

దోమలను నివారిద్దాం..

-ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం

-వైద్యాధికారులు వాజిహుద్దీన్, మాధురి,చంద్ర ప్రకాష్, ప్రశాంతి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణలో భాగంగా జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం వైద్యాధికారులు వాజిహుద్దీన్, మాధురి,చంద్ర ప్రకాష్, ప్రశాంతి నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం రాబోతున్న నేపథ్యంలో దోమల వ్యాప్తిని అరికట్టడానికి ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు.రోడ్లమీద గుంతలుపడి ఉండటం వల్ల నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు.ఒకవేళ ఉంటే పంచాయతీ సెక్రటరీకి తెలియ చేయాలి అన్నారు.అదేవిధంగా ఇంటిపైన కానీ ఇంటి పరిసర ప్రాంతాలలో కానీ పాత టైర్లు పాత కూలర్లు కొబ్బరి చిప్పలు పూల కుండీలలో పాత కుండలు తొట్లు డబ్బాలలో నీరు నిల్వకుండ పారబోసి దోమలు గుడ్లు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ప్రతి శుక్రవారం ప్రజలు స్వచ్ఛందంగా డ్రై డే ను పాటిస్తూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ విదంగా చేయడం వల్ల దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా ప్రజల్లో చైతన్యం కలిగించడమే కాకుండా తద్వారా డెంగ్యూ చికెన్ గున్యా విష జ్వరాల బారిన పడకుండా అవగాహన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పీహెచ్ సి సిబ్బంది స్వరూపరాణి,రత్నలత, సూపర్వైజర్స్ యాదమ్మ, విజయలక్ష్మి,వెంకటయ్య,రత్నమ్మ, వెంకటమ్మ,జ్యోతి,శ్రీలత,మంగమ్మ, భారతమ్మ,జంగమ్మ,సుజాత, గౌరీ, శ్రీనివాస్,సిరాజ్,రఫీ,రాజు,40 మంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

-డాక్టర్ కార్తీక్,

హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా షాద్ నగర్ డివిజన్లోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర డాక్టర్ కార్తీక్ చే ర్యాలీ ప్రారంభించబడింది. ఈ ర్యాలీ షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఫరూక్ నగర్ లోని వీధులలో దోమలను అరికట్టే విధానాల స్లొగన్స్ ,

ఆరోగ్యమే -మహాభాగ్యం

దోమ పుట్టరాదు- దోమ కుట్టరాదు - ఆరోగ్యశాఖ పంతం - దోమల అంతం - ఫ్రైడే -ఫ్రైడే

అపరిశుభ్రత ఉంచుకోకు -రోగాలు కొని తెచ్చుకోకు

దోమ తెరలు వాడండి - దోమకాటు నివారించండి,

దోమ కాటు వద్దు- దోమ తెర ముద్దు ప్రతి శుక్రవారం- డ్రై డే పాటించండి అని చెప్పుకుంటూ ర్యాలీ నిర్వహించి ఫరూఖ్ నగర్ గాంధీ బొమ్మ దగ్గర మానవహారం నిర్వహించడం జరిగింది.ఈ మానవ హారంలో జె శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటెర్ మాట్లాడుతూ... డెంగు వ్యాధి ఎడిస్ ఈజిప్ట్ దోమ కాటు వలన వస్తుందని చెప్పారు.

డెంగు లక్షణాలు

అకస్మాత్తుగా తీవ్రమైన జ్వరం రావడం , తీవ్రమైన తలనొప్పి, కళ్లా వెనుక భాగంలో తీవ్రమైన నొప్పి, కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు, ఆకలి మందగించడం, శరీరం మీద దద్దుర్లు రావడం, వికారం, వాంతులు కావడం, చికెన్ గన్యాలు జాయింట్ పెయింట్స్ ఎక్కువ ఉంటాయి జె. శ్రీనివాసులు అని చెప్పారు .

డెంగ్యూ జ్వరంలో ప్రాణాంతక రక్తస్రావం-దాని లక్షణాలు

పైన చెప్పిన డెంగ్యూ జ్వరము లక్షణాలు మరియు తీవ్రమైన కడుపునొప్పి, మనసి చల్ల బడి పోవడం , పాలి పోయినట్లు ఉండడం, వాంతులు , నిద్రలేమి , అధిక దాహం , నాడి బలహీనంగా ఉండటం, శ్వాస కష్టంగా ఉండటం, పిల్లల్లో ఎప్పుడూ ఏడుస్తూ ఉండడం పై లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ని సంప్రదించాలి శ్రీనివాసులు చెప్పారు.

డెంగు జ్వరం బాధితులు ఎవరు?

వ్యాధికారక దోమలు కుట్టిన ప్రతి మనిషి బాధితుడే, వ్యాధి వచ్చే అవకాశం పిల్లల్లో ఎక్కువగా ఉంటుంది.

డెంగ్యూ దోమ గురించి

ఈ దోమ నల్లటి శరీ రంతోటీ , తెల్లని చారులు కలిగి ఉంటుంది. దీనిని టైగర్ దోమ అని కూడా అంటారు. ఇది పగటి పూట కుడుతుంది. ఎక్కువగా ఉదయము, మధ్యాహ్నము కుడుతుంది.

ఈ దోమలు ఎక్కువగా ఎక్కడ అభివృద్ధి చెందుతాయి.

ఈ దోమలు చల్లగా, చీకటిగా ఉండే ప్రదేశాలలో, నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో, మంచినీటిలో అభివృద్ధి చెందు తాగి అని తెలియజేశారు. (ఎక్కువగా ఇంటి పరిసరాలలో). ఈ దోమ పగటి పూట మాత్రమే కుడుతుంది. అందువలన స్కూలు పిల్లలు, ఉపాధ్యాయులు, స్కూలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలి. గ్రామాలలో ఇండ్లు చుట్టు, పరిసరాలు పరిశ్రమంగా ఉంచు కున్నట్లయితే దోమలు పెరగవు అని హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ , డాక్టర్ జగదీష్ , డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రవీణ, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జే శ్రీహరి, హెల్త్ సూపర్వైజర్లు చంద్రకళ, అమృత , ఫార్మసిస్టు ఉదయ్ కుమార్, చిన్ చోడ్ ఏఎన్ఎంలు, ఆశాలు మరియు పి.పి యూనిట్ ఆశాలు, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆఫీస్ సిబ్బంది ఝాన్సీ, గౌస్, రవికుమార్ పాల్గొన్నారు.

కృష్ణమాచార్య సిద్దాంతి కి సూర్య సిద్ధాంత రత్న బిరుదు ప్రదానం

- అభిమానుల అభినందనల వెల్లువ

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ(మే 16):

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు,యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఆస్థాన సిద్ధాంతి తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార కృష్ణమాచార్య సిద్దాంతి కి జగద్గురు శంకరాచార్య జయంతి రోజైన మే 12 న సికింద్రాబాద్ లోని ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయంలో జరిగిన వేద సభలో సిద్దాంతికి సూర్య సిద్ధాంత రత్న బిరుదు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ వేదాధ్యయనంతోపాటు జ్యోతిష్య శాస్త్రంలో విశేషాధ్యయనం చేసిన ప్రఖ్యాత యాదాద్రి దేవస్థానం జ్యోతిష్య ఆస్థాన సిద్ధాంతి అంతర్జాతీయ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ జీవితకాల సభ్యులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జ్యోతిష్య సలహాదారులు,శ్రీ పాంచరాత్రగమవిద్వాన్,దైవజ్ఞ భూషణులు,దైవజ్ఞ శిఖామణి, జ్యోతిష శిరోమణి,జ్యోతిష్య ప్రవర్తక,దైవజ్ఞ రత్న ,ఇత్యాది అనేక బిరుదాంకితులు, శ్రీ ఉ.వే.శ్రీమాన్ తి.న.చ.సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతికి “సూర్య సిద్ధాంత రత్న” బిరుదంతో సత్కరిస్తున్నట్లు ప్రకటిస్తూ కరతాల ధ్వనుల మధ్య ప్రదానం చేసారు.సిద్ధాంతి కి బిరుదు ప్రదానం జరగడం పట్ల వారి బంధు మిత్రులు, అభిమానుల అభినందన వెల్లువ ప్రతి రోజు కొనసాగుతున్నది.కొంత మంది ప్రత్యక్షంగా కలిసి అభినందనలు తెలిపితే మరికొందరు చరవాణి సందేశాల ద్వార అభినందనల వెల్లువ కొనసాగుతున్నది.తనను అభినందిస్తూ సందేశాలు పంపి, ప్రత్యక్షంగా కలిసి అభినందనలు తెలిపి సత్కరించిన ప్రతి ఒక్కరికీ సిందాంతి స్వామి వారి మంగళాశాసనలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు.

18 న జరిగే రథోత్సవంలో పాల్గొనాలని సిద్ధాంతి ఆహ్వానం.......

ఈ సందర్భంగా కృష్ణమాచార్య సిద్ధాంతి మాట్లాడుతూ జనగామ బాణాపురంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో శ్రీ వేంటేశ్వరస్వామి పరిణయ మహొూత్సవములలో (పెళ్లిరోజు) భాగంగా ఈ నెల 18 శనివారం రోజున సాయంత్రం 6 గంటలకు ఆలయం లో జరిగే బంగారు రథోత్సవం,108 మంది మహిళా మణుల తో మంగళహారతులు సమర్పించే విశేష ఆరాధనలు జరుపబడును.ఈ వేడుకలో భగవత్ బంధువులందరూ పాల్గొని ఈ మహత్కార్యమును తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని కోరుతూ ఆహ్వానించారు.మహిళలు మంగళహారతి తీసుకొని రాగలరని వివరముల కు 9849054861 ఫోన్ నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రతిరోజూ మూడు వందల రూపాయల వేతనం వచ్చేలా చూడాలి.ఎంపిడిఓ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఉపాధి హామీ కూలీలకు ప్రతిరోజూ మూడు వందల రూపాయల వేతనం వచ్చేలా వారితో పనులు చేయించాలని చర్ల ఎంపిడిఓ ఈదయ్య అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గొంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులలో భాగంగా జరుగుతున్న చెరువు పూడిక తీత పనులను గురువారం ఎంపిఓ వలీతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు నష్టం లేకుండా వారు చేసిన పని కొలతలు వేయాలని, ప్రస్తుతం కూలీలకు కల్పించే పనికి రోజుకు 230 రూపాయల వరకే వేతనం వస్తుందని ఎక్కువ పని కల్పించి 300 రూపాయల వేతనం వచ్చేలా చూడాలని ఎన్ఆర్ ఈ జీఎస్ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ ఈజీఎస్ ఇంచార్జ్ ఎపిఓ జ సాంబశివరావు, గొంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి బైరెడ్డి. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పండ్లు పంపిణీ చేసిన హెచ్ఎం ఈర్ల సమ్మయ్య

ప్రజా గొంతుక న్యూస్/కాల్వశ్రీరాంపూర్

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య తన పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని గిరిజన చెంచు తెగకు చెందిన నిరుపేద కుటుంబాలకు పండ్లు పంపిణీ చేశారు. తన కుమారుడు ఈర్ల ఆదర్శ్ తో కలిసి ఆయన 50 మందికి 12 డజన్ల అరటి పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ, అడవుల్లో, చేను, చేలుకల్లో కాపలాదారులుగా ఉంటూ పిల్లల్ని తమ వెంట తీసుకెళ్తున్నారని, దాంతో పిల్లల చదువు వెనుకపడుతోందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి వద్దనే ఉంటూ పిల్లల్ని రెగ్యులర్ గా బడికి పంపించాలని వారిని బాగా చదివించాలని ఆయన కోరారు. డిగ్రీ వరకు చదువుకుంటే ఎస్టీ కేటగిరీ కింద తప్పకుండా ఉద్యోగం, ఉపాధి దొరుకుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని బడి మాన్పించకుండా బాగా చదివించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆడ పిల్లలకు బాల్య వివాహాలు చేయకూడదని, బాల్య వివాహాల వల్ల వారి ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుందన్నారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ నూతన జీవన విధానాన్ని అలవర్చుకొని, మెరుగైన జీవనం సాగించాలని ఈర్ల సమ్మయ్య వారికి సూచించారు.

సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్ ని కలిసిన సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు మణుగూరు ఏరియా సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు గురువారం నాడు ఏరియా డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్ ని కలిసి సమస్యలు వివరించామని విలేకరులకు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలరీస్, ఎస్సీ ఎస్టీ. ఉద్యోగుల సంక్షేమ సంఘం, రిజిస్టర్ నెంబర్ 140/2018, ఎస్సీ ఉద్యోగుల అనగా ఏరియాలో పెండింగ్ లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరగా ఏరియా యాజమాన్యం సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా ఏరియా జిఎం దుర్గం రామచందర్ కి, డీజీఎం పర్సనల్ రమేష్ కి సంఘం తరఫున ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు పొన్నగంటి అంకుష్ , జమ్మిడి మల్లేష్ , మణుగూరు ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు శనిగరపు కుమారస్వామి, సెంట్రల్ ఆర్గనైజర్ సెక్రెటరీ కాజీపేట కృష్ణ, సభ్యులు నాగరాజు,ప్రమోద్,అశోక్, శ్రీనివాస్,సారధి బాబు, జనార్ధన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయలు

ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంచార్జి/మే 16:-

చిన్నంబావి మండలం లోని పెద్ద దగడ,పెద్దమారు,గ్రామాల్లో రాష్ట్ర ఎక్సైజ్,టూరిజం సాంస్కృతిక,శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను అడిగి పాఠశాలలో కావాల్సిన మౌలిక వసతుల గురించి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు,సహకారం తో మౌలిక వసతులు కల్పిస్తామని,ఆయన ఆదేశాల మేరకే పాఠశాలను సందర్శించామని,గత ప్రభుత్వం మన ఊరి మన బడి పేరు తో భారీ మోసానికి తెర లేపరని,తాత్కాలిక నిర్మాణాలు చేసి ప్రభుత్వ నిధులు కొల్లగొట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, పెద్ద దగడ మాజీ సర్పంచ్ సురేందర్ సింగ్,వెంకటేష్,కాంగ్రెస్ మండల యువ నాయకులు గంగారి శ్రీను,మహేష్,తదితరులు, పాల్గొన్నారు.

ఆర్ఎంపి, పిఎంపీ వైద్యులను భయాందోళనకు గురి చేయొద్దు

శ్రీరాంపూర్, సిసిసి, నస్పూర్ లలో ప్రథమ చికిత్స కేంద్రాలు బంద్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల్ నియోజకవర్గం

మంచిర్యాల్ జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సిసిసి, శ్రీరాంపూర్, నస్పూర్ లో బుధవారం రోజున జరిగిన ప్రథమ చికిత్స కేంద్రాలలో ఆకస్మితంగా టియస్ఎంసి, ఎన్ఎంసి బృందాలు తనిఖీలు చేశారు. ఈ తనిఖీలను ఆపివేయాలని ప్రథమ చికిత్స కేంద్రాలను ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు అందరూ గురువారం నుండి బంధు స్వచ్ఛందంగా ప్రకటించారు. ఈ విషయంలో సభ్యులందరూ ఆందోళనకు గురి అయి అత్యవసర సర్వసభ్య సమావేశం ఏర్పరచుకొన్నారు. అతి సామాన్య జీవితం గడిపే గ్రామీణ వైద్యులపై ఇలాంటి తనిఖీలతో భయ భ్రాంతులకు గురి చేయడం వల్ల మానసికంగా కృంగిపోతూ కుటుంబ పోషణ భారమవుతుందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు చేసే అధికారులను ఆపి ప్రభుత్వం తగు రీతిలో స్పందించి ప్రజా ప్రతినిధులు గ్రామీణ వైద్యులకు న్యాయం జరిగే లాగా చర్య తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్. ధనుంజయ, అధ్యక్షులు బి. రాజమొగిలి, ప్రధాన కార్యదర్శి పి. రామచంద్రం, ఉపాధ్యక్షులు ఆర్. రాజేశం, కోశాధికారి కె. రామన్న, సుంచు శంకర్ వర్మ, రొడ్డ రాజేశం, ఎస్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ గోశాల గోవులకు వరిగడ్డి అందజేత

గడ్డి దానం చేసిన దూసుకల్ గ్రామం భద్రప్ప

గో సంరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

6వ వార్డు కౌన్సిలర్ లతాశ్రీ శ్రీశైలం గౌడ్

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్

మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ గోశాలలో గోవులకు సంరక్షణ కోసం శుక్రవారం అమావాస్య ఉన్న సందర్భంగా 6వ వార్డు కౌన్సిలర్ లతా శ్రీ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఒక టాటా ఏసీ ఆటోవరిగడ్డి లోడు ,అందజేసే ఔదార్యం చాటుకున్నారు. అదేవిధంగా గో రక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. నా వంతుగా ఎల్లప్పుడూ దేవాలయం కు సహాయ సహకారాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయలు

ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంచార్జి/మే 16:-

చిన్నంబావి మండలం లోని పెద్ద దగడ,పెద్దమారు,గ్రామాల్లో రాష్ట్ర ఎక్సైజ్,టూరిజం సాంస్కృతిక,శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల లను రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను అడిగి పాఠశాల లో కావాల్సిన మౌలిక వసతుల గురించి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు,సహకారం తో మౌలిక వసతులు కల్పిస్తామని,ఆయన ఆదేశాల మేరకే పాఠశాలను సందర్శించామని,గత ప్రభుత్వం మన ఊరి మన బడి పేరు తో భారీ మోసానికి తెర లేపరని,తాత్కాలిక నిర్మాణాలు చేసి ప్రభుత్వ నిధులు కొల్లగొట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, పెద్ద దగడ మాజీ సర్పంచ్ సురేందర్ సింగ్,వెంకటేష్,కాంగ్రెస్ మండల యువ నాయకులు గంగారి శ్రీను,మహేష్,తదితరులు, పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పొంగులేటి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు మరియు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలలో నియోజకవర్గంలో కష్టపడి పని చేసిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని, భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావ్ ని అభినందించారు. పినపాక , భద్రాచలం నియోజకవర్గాల అభివృద్ధి గురించి మాట్లాడటం జరిగింది. సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసారు.

కమిషనర్ గారు ఇక్కడ చూడండి



-రోడ్డు పై పారుతున్న డ్రైనేజీ
-ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా
-కొత్తూరు మున్సిపాలిటీలోని తిమ్మాపూర్ మూడవ వార్డులో ఇబ్బంది పడుతున్న ప్రజలు
-డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా ప్రయోజనం లేదు



కొత్తూరు మే 16 (ప్రజా గొంతుక)

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ మూడో వార్డులో రోడ్డుపై డ్రైనేజీ పొంగుతుంది.చాలా రోజులుగా పరిస్థితి ఇలాగే ఉంది.దీంతో అటువైపు వెళ్లే వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సమస్య ను పరిష్కరించమని చుట్టుపక్కల ఇండ్లవారు అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు. మున్సిపల్ కమిషనర్ సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

కౌన్సిలర్ గద్దల మాధురి కుటుంబాన్ని పరామర్శించిన డా.కోట రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మున్సిపాలిటీ లోని కౌన్సిలర్ గద్దల మాధురి భర్త గద్దల నాని తల్లి అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు నివాళులు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని కుటుంబాన్ని ఓదార్చారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈకార్యక్రమంలో రాంబాబు వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీ ఎమ్మెల్సీ

ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/నాగార్జునసాగర్ నియోజకవర్గం/ నిడమనూరు

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గంనిడమనూరు మండలానికి చెందిన మేకల అనిల్ కూతురు కుమారుడు ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎం సి కోటిరెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగినది వీరితోపాటు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వెనిగండ్ల పిఎసిఎస్ చైర్మన్ కెవి రామారావు, సీనియర్ నాయకులు అంకతి వెంకటరమణ , అల్లం పల్లి కృష్ణ ,ధన్పాల్ రెడ్డి, బుర్రి పరమేష్, నరసింహ చారి, కోట్ల సైదులు, రవీందర్ రెడ్డి, ఉదయ్, అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

దోమల నిర్మూల తోనే డెంగ్యూ నివారణ...

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రిపోర్టర్

దోమల నిర్మూలన తోనే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని వద్దేలింగాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి సతీష్ అన్నారు.. వద్దే లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గురువారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.. డెంగ్యూ వ్యాధి రాకుండా పరిసరాలను ఇంటి ఆరుబయట నీరు నిలవకుండా చూసుకోవాలని, చెత్తను ఆరు బయట పారవేయకుండా కుండీలలో వేయాలని సూచించారు.. పాత సామాన్లు కూలర్లు ఫ్రిజ్లలో నీరు నిలిచి దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని, మురుగుంటలలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ప్రమీల, సూపర్వైజర్ శ్రీధర్ హెల్త్ అసిస్టెంట్ భూమయ్య,

నర్సింగ్ ఆఫీసర్స్ మౌనిక, స్వాతి, ఫార్మసిస్టు దీపిక, ల్యాబ్ టెక్నీషియన్ రాజమణి, బ్రీడింగ్ చెక్కర్ లవ కుమార్ ఏఎన్ఎంలు ఆశలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక

ఆత్మ గౌరవం మీద దెబ్బ కొట్టిన మల్లన్నకు ఓటు తో బుద్ధి చెప్పాలి

మాట్లాడుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

- రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టమన్న మల్లన్నకు ఓటు అడిగే హక్కు లేదు
- బారాస ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

ఆత్మ గౌరవం మీద దెబ్బ కొట్టిన మల్లన్న కు ఓటు తో బుద్ధి చెప్పాలని ఖమ్మం,నల్గొండ,వరంగల్ ఉమ్మడి

నియోజకవర్గ పట్టభద్రుల బారాస ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు.జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని ఉషోదయ కన్వెన్షన్ హాల్లో ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ తనకు ఒక్క

అవకాశం ఇస్తే అన్ని వర్గాల తరపునచట్టసభలో ప్రశ్నించే గొంతుకనవుతానని,ప్రభుత్వ ప్రజావ్యతిరేక వైఖరిని ఎండగట్టడానికి ఎమ్మెల్సీ ఉపఎన్నికలో తనకు మద్దతుగా నిలిచి తొలి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఆయనకోరారు.తను రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిని అని కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టమన్నాడని గ్రాడ్యుయేట్స్ అందరూ రైతు కుటుంబం నుండి వచ్చిన వారేనని రైతుల ఆత్మ గౌరవం మీద దెబ్బ కొట్టిన మల్లన్న ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు తో బుద్ధి చెప్పాలని,ప్రశ్నించే గొంతుక కావాల్నా....ప్రభుత్వ తొత్తు కావాలా.... మేధావి వర్గం ఆలోచించి ఓటు వేయాలని కోరారు.తనకు మెజార్టీ ఇస్తే నిరుద్యోగుల పక్షాన ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక నవుతానన్నారు.

మేధావి రాకేష్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించండి:పల్లా

ఈ సంధర్బంగా పల్లా మాట్లాడుతూ బిట్స్ పిలాని నుండి గోల్డ్ మెడల్ తీసుకున్న గొప్ప మేధావి రాకేష్ రెడ్డి అని, గ్రాడ్యుయేట్స్ అందరూ ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటు ను రాకేష్ రెడ్డి కి వేసి గెలిపించాలని కోరారు. గ్రాడ్యుయేట్లు ఆలోచన ఉన్న వారని,తిరుగుబాటు తో పాటు నిఖస్సుగా మాట్లాడే వారని,ముఖ్యంగా జనగామ ప్రాంతం కు పోరాటాల చరిత్ర,ప్రశ్నించే చరిత్ర ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు అవాస్తవాలు ప్రచారం చేస్తుందని బ్లాక్ మెయిలర్ తీన్మార్ మల్లన్న ఓ యూట్యూబ్ చానెల్ ను అడ్డు పెట్టుకుని బ్లాక్ మెయిల్ చేస్తున్న విషయాలను గ్రాడ్యుయేట్లు ఆలోచన చేయాలని నేర్పరి,విద్యావంతుడు,అపర మేధావి అయిన రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకే 500 బోనస్ ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించడంతో దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బారాస శ్రేణులు ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ,చేర్యాల పట్టణ అధ్యక్షులు,వార్డు కౌన్సిలర్స్, ఎంపీపీ లు,జడ్పీటీసీలు,మాజీ మార్కెట్ ఛైర్మన్స్,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ లు,తదితరులు పాల్గొన్నారు.

జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ

ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గురువారం రోజున జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాల లో వైద్య సిబ్బంది జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం జరుపుకుంటారు.ఏడిస్ దోమ కాటు వల్ల డెంగ్యూ వస్తుందని,జ్వరాలు ఎక్కువగా దోమల వల్ల వస్తుంటుంది. కాబట్టి ముందు వాటిని తరిమేయాలి.ఇంట్లోకి రాకుండా దోమ తెరలు వాడాలి,చిన్న చిన్న జాగ్రత్తలతో డెంగ్యూ, మలేరియా, చికన్ గున్యా లాంటి జ్వరాలు రాకుండా ఉండాలంటే తొలుత దోమలను పూర్తిగా నియంత్రించాలి అని తెలిపారు.దోమలను పారదోలే మందులను ఉపయోగించాలి. సాయంత్రం వేళల్లో ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి.ఇంటి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడూ క్లీన్ చేసుకోవాలి. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలి. పాత సామాన్లు ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవాలి.పూలకుండీలు, డ్రమ్ములు, డబ్బాల్లో నీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. తాజానీటిని కూడా కాచి చల్లార్చి తాగాలి. నీటి ద్వారే ఎక్కువ సమస్యలు వస్తుంటాయి కాబట్టి శుద్ధమైన నీటినే తాగాలి అని అవగాహన కల్పించారు.ఈ అవగాహన ర్యాలీలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ ఫర్హానుద్దీన్, కార్తీక్, మహెూన్నత,హిమబిందు, చందన,సంధ్యారాణి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి , సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ,స్వరూప, సదానందం ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ డెంగ్యూ దినం (NATIONAL DENGUE DAY)
16 th May - 2024
"Connect With Community , Control Dengue"
డ్రైడే

సురేష్ దాడి ని ఖండించిన ముదిరాజ్ సంఘం సభ్యులు

పరామర్శించిన వ్యక్తి మనోజ్ కుమార్

సమగ్ర విచారణ చేపట్టి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఇలాంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి.

శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మనోజ్ కుమార్ ముదిరాజ్

గాయపడిన వ్యక్తి

ప్రజా గొంతుక /మే 16 /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ మున్సిపల్ పరిధిలో బుధవారం రాత్రి బస్టాండు సమీపంలో సురేష్ ముదిరాజ్ పై దాడి జరిగిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం సభ్యులు గాయాల పాలైన సురేష్ కుటుంబీకుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దుర్ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర విచారణ చేపట్టి నిందితులను పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మనోజ్ ముదిరాజ్ , శ్రీశైలం ముదిరాజ్, రామ ముదిరాజ్, దీపక్ ముదిరాజ్, బాలరాజ్ ముదిరాజ్, శశికాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూవ్యాది సోకకుండా "జాగ్రత్తలు" పాటించండి-

డా. పృథ్వి రాజ్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర మండల పరిధిలో పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా. పృథ్వి రాజ్ నాయక్, పిహెచ్సి పారా మెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ తరపున జాతీయ డెంగ్యూ డే కార్యక్రమం సందర్బంగా ప్రజలకు అవగాహన ప్రదర్శన చేసి పిహెచ్సి కి వచ్చిన ప్రజలకు వీధుల వెంట ప్రయాణం చేసే ప్రజలకు డెంగ్యూ వ్యాది గురించి సంపూర్ణముగా వివరించి కర పత్రాలు పంపిణి చేసి, అవగాహన కల్పించారు.

ఈ సందర్బంగా డా. పృథ్వి రాజ్ నాయక్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలసీజన్ లో డెంగ్యూవ్యాది ప్రబలకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్య రక్షణ జాగ్రత్తలు పాటించాలి అని సంపూర్ణముగా వివరించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి పారా మెడికల్ సిబ్బంది కొంతమంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్/ నల్లగొండ

జిల్లా /నాగార్జునసాగర్ నియోజకవర్గం /హాలియా మున్సిపాలిటీ
నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గంహాలీయా పట్టణం కేంద్రంలో.
బి.ఆర్.యస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు.....
నిర్వహించిన రైతు నిరసన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన
లినల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి
ఎమ్మెల్సీ గారు మాట్లాడుతూ.

రాష్ట్ర రైతంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా నేడు హాలియా పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సన్న రకం వడ్లతోపాటు దొడ్డు రకం వడ్లకు కూడా క్వింటాలకు 500 బోనస్సు అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో.

హాలియా పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, తిరుమలగిరి సాగరం మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య, జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ సంఘం అధ్యక్షులు వర్ర వెంకట్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బివి రమణ రాజు, నల్లగొండ సుధాకర్, సురభి రాంబాబు, మహిళా అధ్యక్షురాలు గడ్డం రమణ, సీకేయూత్ అధ్యక్షులు బండి రమేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మద్దిమడుగు మార్క్, బెజవాడ కృష్ణ, మాతాంగి కాశయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దశదిన కర్మకు హాజరైన మన్నెం రంజిత్ యువసేన సభ్యులు

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం అభంగాపురం గ్రామస్తులు బీజేవైఎం నాగార్జునసాగర్ నియోజకవర్గ కన్వీనర్, మన్నెం రంజిత్ యువసేన సభ్యులు కడియం సైదులు నాయనమ్మ దశదినకర్మకు హాజరయ్యి చిత్రపటానికి నివాళులర్పించిన

మన్నెం రంజిత్ యువసేన సభ్యులు కుంటిగొర్ల రాజశేఖర్, తెల్కలపల్లి శ్రీను, ముద్ద నవీన్, పెద్దబోయిన రాజు, గజ్జి క్రాంతి కుమార్, కడియం సుధాకర్, పరమేష్, మహేష్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది..

డిండి ప్రాజెక్టులో గుర్తుతెలియని మృతదేహం

ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

డిండి మండల కేంద్రంలో గురువారం ఉదయం 08.00 గం.ల సమయంలో డిండి ప్రాజెక్టులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం డిండి పంచాయతీ కార్యదర్శి గోరటి జంగయ్య సమాచారం మేరకు డెడ్ బాడిని ప్రాజెక్టు నుండి బయటకు తీయడం జరిగింది ఆమె వయసు 50 నుండి 55 సంవత్సరముల వరకు ఉంటుందని సీఐ సురేష్ తెలిపారు,మృతదేహం కుళ్లిన స్థితి లో ఉండడంతో ఆమె ఎత్తు 5.4 తెలుపు రంగులో ఉండొచ్చని అంచనా,అలాగే కళ్ళు మూసుకొని నాలుక బయటకి రావడం జరిగిందని ఆమె చీర ఎరుపు రంగులో ఉన్నదని జాకెట్ ఆకుపచ్చ రంగులో ఉన్నది,ఆమె ఒంటిపై ఎలాంటి ఆభరణాలు లేవు రెండు చేతులకు రెండు గోల్డ్ రంగు గాజులు కలవు.కావున ఎవరికైనా ఈమె ఆచూకీ తెలిసినచో సమాచారం ఇవ్వగలరని సిఐ సురేష్ 8712670155 ఎస్సై రాజు 8712670223 ఈ నెంబర్లకు సమాచారం ఇవ్వగలరని తెలిపారు.



డిండి ప్రాజెక్టులో గుర్తుతెలియని మృతదేహం

నల్ల పోచమ్మ వీధి నాటక జీవిత చరిత్రకు ఆర్థిక సహాయం అందించిన రాజేశ్వరమ్మ

కెఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో,24,05,2024, శ్రీ శ్రీ నల్ల పోచమ్మ వీధి నాటక జీవిత చరిత్ర నాటకం ఆడుతున్న పాత్ర దారులను ప్రోత్సహిస్తూ వారికి ఆర్థిక సహాయం అందించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పూర్వ ఆటలు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని నేటి యువకులకు ఆదర్శంగా ఉంటుందని జీవిత చరిత్రల గురించి నాటకాల గురించి ఇప్పటి యువకులు ఆదర్శంగా తీర్చుకుంటారని వారు తెలియజేశారు, వారితో పాటు ఈ కార్యక్రమంలో, పంతులు కిన్నెరి కిష్టయ్య, దప్పు అనంతయ్య, చంద్రయ్య, చిట్యాల అంజలయ్య , మైసయ్య, రామ నర్సింలు,యాదయ్య, నరసింహులు, కే వెంకటేష్, భాస్కర్, శ్రీను, కృష్ణ గోపాల్, రాములు,సాయన్న, నర్సింలు వినయ్ వెంకటయ్య నరసయ్య గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

క్లైమేట్ యాక్షన్ ఫర్ సమ్మర్ గవర్నమెంట్ సిటిజన్ పార్ట్నర్షిప్

శంషాబాద్ మున్సిపల్ వాటర్ మేన్స్ డి. నాగేష్ డి. యాదగిరి ప్రశంస పత్రాలు అందజేత

రాజేంద్ర నగర్ /మే 16/ప్రజా గొంతుక

హైదరాబాద్ లో థీమ్ పార్క్ జూబ్లీహిల్స్ రైన్ వాటర్ ఎక్స్పర్ట్ జల సత్యనారాయణ మరియు హెచ్ఎండబ్ల్యూఎస్ స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ సార్ల ఆధ్వర్యంలో జరిగిన మీటింగ్ లో 26మున్సిపాలిటీల నుండిప్రతి మున్సిపల్ వాటర్ మేన్స్ ఇద్దరు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొని వర్షం నీరు నిల్వ ఇంకుడు గుంతల వల్లన మనకు కలిగే ప్రయోజనాల గురించి మరియు నీరు వృధా చేయడం వలన కలిగే నష్టాలు గురించి సంభాషించారు. ఉత్తమ ప్రతిభా చాటిన శంషాబాద్ మున్సిపల్ వాటర్ మేన్స్ డి. నాగేష్ డి. యాదగిరి లను అభినందించి ప్రశంస పత్రాలను అందజేశారు. తమ విధివిధానాలను సక్రమంగా నిర్వర్తించాలని సూచనలు చేశారు. కార్మికులను ప్రోత్సహించేందుకే ఈ బహుమతులను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.

ఆర్థిక సహాయం అందించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ

మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన రాజేశ్వరమ్మ

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, దోమ మండల పరిధిలోని, మోత్కూరు గ్రామంలో, నిరుపేద కుటుంబానికి చెందిన గుడ పెంటయ్య అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం సాయంత్రం మరణించారు ఇట్టి విషయం తెలుసుకొని వారికి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుమారుడు నరసింహులు ఆర్థిక సహాయం అందించి ప్రగడ సానుభూతిని తెలిపిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ వారితో పాటు ఈ కార్యక్రమంలో సారంగీ వెంకటయ్య, విజయ్, రామయ్య, చిన్నయ్య, శ్రీనివాస్, సురేష్,శివ నందం, శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా నీలం మధు వివాహావార్షికోత్సవం

పెద్ద ఎత్తున తరలి వచ్చిన కాంగ్రెస్ అభిమానులు

ప్రజా గొంతుక ప్రతినిధి
వినోద్ కుమార్ మే 15

మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కవిత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి వివాహ వార్షికోత్సవం సంధర్భంగా నీలం మధు దంపతులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నీలం మధు వివాహ వార్షికోత్సవం సంధర్భంగా మెదక్ పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూల బొకేలు, శాలువలతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

డెంగ్యూ నివారణ మా బాధ్యత – సురక్షితమైన రేపటి కోసం

– జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల నియోజకవర్గం

జిల్లాలో డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, "డెంగ్యూనివారణ మా బాధ్యత – సురక్షితమైన రేపటి కోసం" అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.

గురువారం మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి డా? అనిత, జిల్లా సర్వేయలెన్స్ అధికారి డా! ఫయాజ్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు, దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించేందుకు ముందస్తు

చర్యలు చేపట్టడం జరుగుతుందని, డెంగ్యూ లాంటి విషజ్వరాల వ్యాప్తిని నివారించేందుకు ప్రజలందరు తమ వంతు బాధ్యత నిర్వహించాలని తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సమీపంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి తగిన చికిత్స తీసుకోవాలని తెలిపారు. డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా నివాస

జాతీయ డెంగ్యూ దినోత్సవం
Connect with Community, Control Dengue

ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండ చూసుకోవాలని, మురుగు కాలువలలో నీరు నిల్వ ఉన్నట్లయితే ఆయిల్ బాల్స్ చల్లాలని, ఇంటి పరిసరాలలో ఎక్కడా చెత్త లేకుండా శుభ్రపర్చుకోవాలని, ప్రతి మంగళ, శుక్రవారాలలో డ్రైడే పాటించి దోమలను లార్వా దశలోనే నిర్మూలించేలా ప్రజలు సహకరించాలని తెలిపారు. ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద మహిళా ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి వ్యాధి లక్షణాలను పరిశీలించి, ఉన్నట్లయితే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించడం జరుగుతుందని, వసతిగృహాలు, పాఠశాలల్లో శుభతపై వివరించడమే కాకుండా పాటించేలా పర్యవేక్షించాలని తెలిపారు. వ్యాధి నిర్ధారణ కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేసిన కిట్ల ద్వారా ప్రాథమికంగా నిర్ధారించడం

జరుగుతుందని, జిల్లా ఆసుపత్రిలో టి–హబ్‌లో నిర్ధారణ కొరకు పరీక్షలు చేయించుకోవాలని, ఎలాంటి భయాందోళనలకు గురి కావలసిన అవసరం లేదని, డెంగ్యూ నివారణ దిశగా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నివాస ప్రాంతాలు, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు లహరి, ప్రశాంతి, ఎస్.యు.ఓ.లు, నామ్‌దేవ్, సత్యనారాయణ, రవీందర్, హెచ్. ఈ.

అల్లాడి శ్రీనివాస్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక

చర్యలకు నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్

పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో, గురువారం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసన తెలుపుతున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి రైతులు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతాంగానికి జరుగుతున్న అన్యాయానికి బదులుగా తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పిలుపుమేరకు పరిగి పట్టణ కేంద్రంలో బస్ డిపో ఎదుట మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిరసన తెలియజేశారు పార్లమెంటు ఎన్నికలు ముగీయగానే రైతులు అందరికీ 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు మాత్రం కేవలం సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు, తెలంగాణలో 90% రైతులు దొడ్డువర్లను పండిస్తారు అని ప్రభుత్వానికి తెలిసి కూడా వారికి 500 వర్తించదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తుందని అన్నారు ప్రతిసారి రైతులకు మోసం చేస్తూ దిక్కుతోచని పరిస్థితిలో రైతులను వెళుతున్నారని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు, వారితో పాటు ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, పరిగి ఎంపీపీ అరవింద్ రావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ భాస్కర్, డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్స్ స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

POOJA STORE
SWEET HOUSE

విస్సా నాగభూషణం అధ్యక్షతన మున్నూరు కాపు సంఘ సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం శ్రీనివాస కళ్యాణ మండపంలో చర్ల మండల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు విస్సా నాగభూషణం అధ్యక్షతన మున్నూరు కాపు సంఘం సమావేశం జరిగినది. ఈ సమావేశానికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ , ముఖ్యఅతిథిగా విచ్చేసినారు,అలాగే రాష్ట్ర కార్యదర్శి వల్లాల ప్రసాద్ రావు , రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి యుఎస్ ప్రకాష్ రావు,వాసాల వెంకటేశ్వరరావు , భద్రాద్రి జిల్లా కన్వీనర్ ఆది కోటేశ్వరరావు కో కన్వీనర్ లంక నరసింహారావు , జిల్లా నాయకులు జోగం తారక రామారావు , డివిజన్ నాయకులు దున్నపునేని వెంకటేశ్వరరావు , అతిథులుగా హాజరైనారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలలో మున్నూరు కాపుల

ప్రాధాన్యత గురించి అలాగే మున్నూరు కాపు కార్పొరేషన్ గురించి పలు విషయాలపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో చర్ల మండల ప్రధాన కార్యదర్శి గుండెపుడి భాస్కరరావు, బండారు రామక్రిష్ణ, మేడిచర్ల ఎడ్ల సత్తిబాబు, జవ్వాది మురళీకృష్ణ, బిట్రగుంట క్రాంతి కుమార్, పెద్దాడ ఆశాలత, ముత్యాల రాణి, ఆవుల శివప్రసాద్, పటేల్ వెంకటేశ్వర్లు, ముత్యాల శివప్రసాద్, కె మురళీధర్ నాయుడు, పుప్పాల నరసింహారావు, వంగా సత్యనారాయణ, బత్తుల వీరన్న, ఆవుల శ్రీనివాస్, ఆవుల పుల్లారావు, మేడిచర్ల సత్యనారాయణ, అలవాల మురళి, కావ్వల రాము, పంజా రాజు, రాట్నల శ్రీరాంమూర్తి, ఎడ్ల రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

10,000 ఆర్థిక సహాయం అందించిన బిజెపి నాయకులు

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, దోమ మండల పరిధిలోని, బొంపల్లి గ్రామంలో, బిజెపి కార్యకర్త ముద్దం మహేందర్ తల్లి గత కొంతకాలంగా అనారోగ్య కారణంగా బాధపడుతూ మరణించడం జరిగింది వారి తల్లి దినకర్మకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన బొంపల్లి గ్రామ బిజెపి కార్యకర్తలు వారితో పాటు ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి భోగం ఆంజనేయులు ఉపాధ్యక్షులు ముద్దం శ్రీను గ్రామ కమిటీ అధ్యక్షులు నరసింహులు

కుమ్మరి చిన్నయ్య శక్తి కేంద్ర ఇన్చార్జి ముద్దం మల్లయ్య బిజెపి కార్యకర్తలు రవీందర్ కొమురయ్య బోయిని రాజు హనుమంతు మల్లేష్ వెంకటేష్ వంశి కపిల్ అరుణ్ శివ గోపి మధు ప్రవీణ్ స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు : ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

-రైతులను మోసం చేస్తే సహించేది లేదు

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

వ్యవసాయశాఖ - ములుగు జిల్లా
వానాకాలం 2024
విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందుల

ములుగు మే 16 : రైతులకు కల్తీ విత్తనాలు అమ్మిన , రైతులను మోసం చేసిన సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర , డీఎస్పీ రవీందర్ లతో కలిసి ములుగు జిల్లాలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లకు విత్తన చట్టంపై అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ములుగు జిల్లా లో ప్రజలు ఎక్కువగా వ్యవసాయం పైనే ఆధారపడి జీవనం కొనసాగి స్తుంటారని, అలాంటి రైతులకు కల్తీ విత్తనాలు అమ్మిన ,మోసం చేసిన సహించేది లేదని జిల్లాలో వ్యవసాయ, పోలీసు శాఖ, జిల్లాలోని విత్తన డీలర్లు సమన్వయంగా పనిచేస్తూ నకిలీ, కల్తీ విత్తనాలు సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

వర్షాకాలం నాట్లు వేసే సమయం లో రైతులందరు విత్తనాల విషయంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విత్తనాల విషయం లో ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే వ్యవసాయాధికారులను సంప్రదించాలని, వ్యవసాయా ధికారులు కూడా రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు చేయాలని సూచించారు.

గ్రామస్థాయిలో రైతులకు నాణ్యమైన విత్తనాల కొనుగోలుపై రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించి నకిలీ విత్తనాలు విక్రయిస్తే షాపు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రైతులకు పూర్తిస్థాయిలో విత్తనాలపై అవగాహన కల్పించే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. కల్తీ విత్త నాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, నాణ్యమైన విత్తనాలు రైతులకు అందే విధంగా చూడాలన్నారు. జిల్లాలో కల్తీ విత్తనాల విక్రయాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. జిల్లా పోలీసు శాఖ, వ్యవసాయశాఖ అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేస్తున్నామని , విస్తృత తనిఖీలు నిర్వహించి కల్తీ విత్తనాల విక్రయాలు జిల్లాలో లేకుండా చర్యలు చేపడతా మని తెలిపారు.

డీలర్లందరూ విత్తన చట్టానికి లోబడి వ్యాపారం నిర్వ హించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ విత్తనాలు అమ్మరాదని సూచించారు. ఎప్పటికప్పుడు స్టాక్‌బోర్డు, స్టాక్ రిజిస్టర్ విధిగా నమోదు చేయాలన్నారు. సీడ్ డీలర్లు సైతం సీడ్ సర్టిఫికేషన్ ఉన్న విత్తనాలు మాత్రమే కొనాలని, రైతులు కొనుగోలు చేసిన ప్రతి మందులు, విత్తనాలు, పురుగు మందు లకు దుకాణదారులు తప్పనిసరిగా రశీదు అధించాలను పేర్కొన్నారు.

పురుగు మందుల విషయంలో కాల పరిమితి అయిపోయిన పురుగుమందులు అమ్మకాలు చేసిన, పి సి లు లైసెన్స్ లో పొందుపరచకుండా స్టాక్ అమ్మిన, రైతులకు రసీదులు ఇవ్వకపోయినా, దుకాణ దారులు రికార్డులు సక్రమంగా నిర్వహించకపోయినా, లేబుల్స్ సక్రమంగా లేకుండా అమ్మిన నకిలీ మందులు అమ్మిన దుకాణదారుల యజమానులకు, క్రిమి సంహారక చట్టం 1968 ప్రకారం 10000 నుంచి 50 వేల రూపాయల జరిమానా మరియు 1 నెల నుండి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు.

విత్తనాల అమ్మకాల విష యంలో దుకాణదారులు కల్తీ విత్తనాలు అమ్మిన, కాలప రిమితి లేని విత్తనాలు అమ్మిన , లైసెన్స్ లేకుండా లేదా లైసెన్స్ రెన్యువల్ చేయకుండా వ్యాపారం చేసిన, చినిగిన సంచుల్లో విత్తనాలు అమ్మిన, విత్తనాల కంపెనీలకు సంబంధించిన లేబుల్స్ సరిగా లేకపోయినా, ధరల పట్టిక రికార్డ్స్ సక్రమంగా రాయక పోయినా, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వక పోయినా, బిల్లులలో లాట్ నెంబర్లు రాయకపోయినా నెలవారి నివేదికలు సంబంధిత అధికారులకు సమర్పించక పోయినా, దుకాణా దారుల యజమానులపై విత్తనాల చట్టం 1966 , సీడ్స్ రూల్స్ 1968 , సీడ్ కంట్రోల్ ఆర్డర్ 1983 , మరియు ఈ సి చట్టం 1955 ప్రకారం కేసులు నమోదు చేసి 1 నెల నుండి 7 సంవ త్సరాలు వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఏడి కే.శ్రీపాల్ ,ఏటూరు నాగారం ఏడి యన్.శ్రీధర్ , జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు , సీడ్ డీలర్స్, పురుగు మందుల దుకాణదా రుల యజమానులు ఇతర వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బిల్డింగ్ గోడ కూలి ఒకరు మృతి

ఇరువురికి తీవ్ర గాయాలు

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 15

సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో లక్ష్మీ నగర్ కాలనీలో రాత్రి 11 గంటలకు ఒక బిల్డింగ్ గోడ కూలి ఒక వ్యక్తి చనిపోవడం జరిగింది.అతని భార్యకు గాయాలయ్యాయి. అతని కుమారునికి స్వల్ప గాయాలయ్యాయి. మరో వ్యక్తి కి కాళ్లు గాయమైంది.గాయపడిన బాధితులను బీజేపీ పార్టీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మొదట మమతా మెడికల్ కాలేజీ తరలించగా అక్కడ వారు మల్లారెడ్డి హాస్పిటల్ కి రిఫర్ చేయడం తో అక్కడ అంబులెన్స్ లేక పోవడం తో తన కారు లో స్వయంగా మల్లారెడ్డి హాస్పిటల్ లో చేర్పించడం జరిగింది. ఆనంద్ కృష్ణారెడ్డి దగ్గర దగ్గరుండి హాస్పిటల్ లో అక్కడే హాస్పిటల్ లో రాత్రి నుండి అక్కడే ఉండి బాధితులకు బాసటగా నిలిచారు. బాదితులు ఆనంద్ కృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఓ మహిళ బాధితులను మల్లారెడ్డి హాస్పిటల్ నుంచి ఈఎస్ఐ హాస్పిటల్ కి తరలించడం జరిగింది

పేకాటరాయిలు అరెస్ట్ 10,000 నగదు ఆటో, స్కూటీ స్వాధీనం

KOTHAGUDEM 2 TOWN POLICE STATION

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) మే 16/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం పెనగడప గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రుకుంట గ్రామ శివారులలో పేకాటను ఆడుతున్నట్టు విశ్వసితీయ సమాచారంతో టూ టౌన్ సిఐ రమేష్ కు కుమార్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఏడుగురు పేకాటరాయులను అదుపులో తీసుకొని వారి దగ్గర నుంచి రూ 10,000 మరియు 6 సెల్ ఫోన్లు, ఒక ఆటో, ఒక స్కూటీని, స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు . ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు ఈ సందర్భంగా టూ టౌన్ సిఐ రమేష్ కుమార్ మాట్లాడుతూ త్వరలో రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ గ్రామాల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మా దగ్గర ఉన్నది వారిని కూడా త్వరలో పట్టుకుంటామని అన్నారు.

జపాన్ పర్యటనకు ఆల్ఫోర్స్ విద్యార్థి

పూజ శ్రీ నిప్రత్యేకంగా అభినందించిన ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

జాతీయస్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ లో అద్భుతమైన ప్రదర్శనతో అంతర్జాతీయ వేదికైనా జపాన్ లో మరోసారి ప్రదర్శించేందుకు సుల్తానాబాద్ అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన ఎం పూజ శ్రీ కి చక్కటి అవకాశం లభించిందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆల్ఫోర్స్ ముఖ్య కార్యాలయంలో పూజ శ్రీ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిష్ణాతులైన అధ్యాపకులు శిక్షకులచే ప్రత్యేక బోధన చేయడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం విద్యార్థులు రాటు దేలుతున్నారని అన్నారు. ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన పూజ శ్రీ సుల్తానాబాద్ ఆల్ఫోర్స్ పాఠశాలలో చదువుతూ జాతీయస్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ లో వీల్ ఆక్సిల్ కెమెరా పై అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిందని అన్నారు. పూజ శ్రీ ప్రదర్శన తీరు జాతీయస్థాయి అధికారులను సైతం ఆకట్టుకుందున్నారు దీంతో పూజ శ్రీ ప్రదర్శన అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈనెల 19 నుంచి 25 వరకు జపాన్ దేశంలోని సకురా లో జరిగే ఇన్స్పైర్ అవార్డ్స్ వేడుకల్లో పాల్గొంటుందని తెలిపారు అంతర్జాతీయ స్థాయిలో కూడా అద్భుతమైన ప్రదర్శన చేసి దేశానికి రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని ఆకాంక్షించారు అభినందించిన వారిలో పెద్దపల్లి డిఇఓ మాధవి డీఎస్ఓ రవి నందన్ రావు ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం తదితరులున్నారు.

తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమా వళిని పాటించాలి

జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు మే 16: అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సులభంగా తీసుకోవద్దని, తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలను పాటించాలని, ఎన్నికల సంఘం జారీచేసిన సూచనలు, నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించి ఒకటికి రెండుసార్లు చదువుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇతర ఎన్నికల మాదిరి గానే ఎమ్మెల్సీ ఎన్నికలకు, సైతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఒకే విధంగా ఉంటుందని, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనల పరిధి దాటకుండా

ఎం సి సి అమల్లో ఉంటుందని అన్నారు. అభ్యర్థులు వారి ప్రచారంలో కులం, మతం, ఎదుటి వ్యక్తులను దూషించడం, ప్రార్థనా స్థలాలలో ప్రచారం వంటివి చేయకూడదని, ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని, ముందస్తు అనుమతి లేకుండా ఇతరుల ఇండ్ల గోడలపై రాతలు రాయటం, హోర్డింగులు ఏర్పాటు చేయడం వంటివి చేయవద్దని, ర్యాలీలు ఇతర వాటికి తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని, ప్రజలకు సాధారణ జీవన పరిస్థితులకు ఆటంకం కలిగించవద్దని, ఎవరిని భయపెట్టకూడదని, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఇచ్చే రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలలో ప్రచారం నిర్వ హించుకుంటే ఏఆర్వో ములుగు ఆర్డీఓ ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహిస్తే ఎన్నికల ప్రవర్తనా నియమావళి వర్తిస్తుందని, వారి ప్రసంగాలలో ఎలాంటి రెచ్చగొట్టే సందేశాలు, కులం, మతం, వంటివి లేకుండా చూసుకోవాలని, ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదులు చేయవలసి వస్తే 1950 ద్వారా తెలియజేయ వచ్చని ,సి- విజిల్ ద్వారా మద్యం, నగదు వంటివి ఎక్కడైనా పంపిణీ చేస్తు న్నట్లయితే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాల పరిధిలో 6587 మంది పురుషులు, 3712 మంది మహిళలు మొత్తం 10299 మంది పట్ట భద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. జిల్లాలో 7 సెక్టార్లు, 7 రూట్ లలో విభజించి, జిల్లా వ్యాప్తంగా 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ బ్యాలెట్ జంబో బాక్సులు 17 సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుకు పరిమితి లేకున్న ప్పటికీ తప్పనిసరిగా అభ్యర్థులు లెక్కలను నిర్వహించాలని, ఎన్నికల విధులలో ఉండే ఉద్యోగులకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ఉంటుందని ఆమె ఓ ప్రకటనలో తెలిపారు.

భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్.

ప్రజాగొంతుక /బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కాంగ్రెస్ జనగామ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్ మాట్లాడుతూ, 13 తారీకు నాడు జరిగిన భువనగిరి పార్లమెంట్ ఎలక్షన్ లో కాంగ్రెస్ చేపట్టిన ప్రజా ఆకర్షణ పథకాలతో భారీగా కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు పట్టం కట్టారని, అందుకోసమే భువనగిరి గడ్డపై చామాల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని, ఈ గెలుపు కోసం నిరంతరం కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు బచ్చన్నపేట మండల నాయకులకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎర్రల్ల నరసింహా యాదవ్ పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

కేసీఆర్ కి రైతుల కోసం నిరసన తెలిపే హక్కు లేదు

కాంగ్రెస్ జిల్లా నాయకులు వంచ వెంకటరెడ్డి.

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కాంగ్రెస్ జిల్లా నాయకులు వంచ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ,వరి వేస్తే రైతులుఉరి వేసుకోవాలని అన్న మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కి రైతుల కోసం నిరసన తెలిపే హక్కు లేదు, కేసీఆర్ తన పొలం లో వందఎకరాలు వరి పండించింది నిజం కదా,పదిసంవత్సరాలు రుణ మాపి చేయకుండా రైతులను మోసం చేసింది మీరు కదా అన్నారు, బిఆర్ఎస్ నాయకులు అబద్ధాలు చెప్పడం కాదు వాళ్ళ గుండెల మీద చెయ్ వెస్కొని చెప్పమనండి రాళ్ల వాన పడి వడ్లు రాలిపోతే రైతులను పరామర్శించటానికి వచ్చారు. కానీ ఒక్క రూపాయి ఇవ్వలేదు, నష్టపరిహారం ఇవ్వకపోవడం రైతులను మోసం చేశారు అని ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ, ఆనాడు రైతుల కోసం నియమించిన స్వామినాధన్ కమిటీ సిపారస్ మేరకు తప్పకుండ రైతులకు మద్దతు ధర కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని ఇచ్చిన హామీ మేరకు రైతురుణ మాపి చేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ చేసి తీరుతుందని అన్నారు.

గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.

జాతీయ డెంగ్యూ దినోత్సవము

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండలంలోని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనుదీప్ ఆధ్వర్యంలో సిబ్బంది పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి డెంగీ నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి అనుదీప్ మాట్లాడుతూ ,డెంగ్యూ వ్యాధి వివిధ రకాల దోమలతో వస్తుందని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిలువలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటే దోమలు రాకుండా ఉంటాయని అన్నారు. డెంగ్యూ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని ప్రజలు తమ నివాస స్థలాలను ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ లు సౌందర్య, భారతి, సూపర్వైజర్లు వెంకట్ రెడ్డి, రోజా, రాజేశ్వరి తో పాటు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నెలాఖరులోగా కార్మికులకు బాండు డబ్బులు

-నెలాఖరులోగా కార్మికులకు బాండు డబ్బులు
టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హామీ
-16 అంశాలపై ఎండీకి ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ వినతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / సిటీబ్యూరో

టీఎస్ఆర్టీసీ కార్మికులకు సంబంధించి ఈ నెలాఖరులోగా బాండు డబ్బులు చెల్లిస్తామని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రతినిధుల బృందానికి హామీ ఇచ్చారు. బుధవారం టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మహమూద్ ఆధ్వర్యంలో నాయకులు అబ్రహం కె.సురేందర్, వెంకటగిరి, కల్పన, జయ శ్రీ, ఎండీ హాఫీజ్ ఖాన్ తదితరులు ఎండీ సజ్జనార్‌ను కలిశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలకు సంబంధించి 16 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ మహమూద్ మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం కింద జీరో టికెట్ జారీ, ఇతర సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో యూనియన్ ఎన్నికలు నిర్వహించి ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీని గుర్తించాలని కోరారు. దీనిపై ఎండీ సజ్జనార్ స్పందిస్తూ.. జీరో టికెట్ జారీ.., కండక్టర్లపై కేసులు అవ్వకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహాలక్ష్మి కార్డులు జారీ చేసే ప్రతిపాదన ఉందని, కార్మికులకు తార్నాక ఆస్పత్రిలో మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. డ్రైవర్, కండక్టర్, మెకానిక్ కేటగిరిలో ప్రమోషన్స్, వెల్ఫేర్ కమిటీల రద్దు ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎండీ హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, జూనియర్ అసిస్టెంట్ పరీక్ష రాసిన కండక్టర్లకు ప్రమోషన్లపై ఎండీ సుముఖత వ్యక్తం చేసినట్టు తెలిపారు.

40 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలి

-40 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలి
-పీఆర్సీ చైర్మెన్‌కు ఆర్‌యూపీపీటీఎస్ ప్రతిపాదనలు

- హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 40 శాతం ఫిట్‌మెంట్‌తో రెండో పీఆర్సీని ప్రకటించాలని ఆర్‌యూపీపీటీఎస్ కోరింది. ఈ మేరకు పీఆర్సీ కమిటీ చైర్మెన్ ఎన్ శివశంకర్, సభ్యులు బి రామయ్యను గురువారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి జగదీశ్, ప్రధాన కార్యదర్శి ఎస్ నర్సిములు, కోశాధికారి కట్టా గిరిజారమణశర్మ నేతృత్వంలో కలిసి ప్రతిపాదనలను సమర్పించారు. మాస్టర్ స్కేల్‌ను 32 గ్రేడ్లుగా 84 సెగ్మెంట్లుగా కొనసాగించాలని కోరారు. గతేడాది జులై ఒకటి నాటికి విడుదల కావాల్సిన డీఏను అనుమతిస్తూ బేసిక్‌పేతో కలిపి నూతన స్కేళ్లను నిర్ణయించాలని సూచించారు. హెచ్‌ఆర్‌ఏ గ్రామీణ ప్రాంతాలకు 20 శాతం, పట్టణాలకు 21 శాతం, కార్పొరేషన్లకు 25 శాతంగా అనుమతించాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పట్టణాలకు హెచ్‌ఆర్‌ఏను తగ్గించాలని సూచించారు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీంను 5/10/15/20/25 ఏండ్లుగా సవరించాలని పేర్కొన్నారు. గ్రేడ్-2 పండితులు ఉన్నత తరగతులకు బోధించేందుకు ఇస్తున్న అలవెన్సును శాస్త్రీయంగా లెక్కించి స్కూల్ అసిస్టెంట్ మినిమం బేసిక్ పేలో 20 శాతంగా అనుమతించాలని కోరారు. గ్రేడ్-2 భాషాపండితులు, పీఈటీల పోస్టులను స్కూల్ అసిస్టెంట్ స్థాయికి పెంచాలని తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ భాషాపండితులకు జీహెచ్‌ఎం పోస్టుల్లో అసంబద్ధంగా ఉన్న 10ం2ం3 విధానాన్ని తొలగించాలని పేర్కొన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని ఉద్యోగులు, ఉపాధ్యాయులు 1.5 శాతం కాంట్రిబ్యూషన్‌తో అమలు చేయాలని తెలిపారు. గ్రాట్యూటీని రూ.30 లక్షలకు పెంచాలని పేర్కొన్నారు. కనీస పెన్షన్ రూ.25 వేలు ఇవ్వాలని సూచించారు. ప్రయివేటు పాఠశాలల నియంత్రణకు బిల్లు తేవాలని కోరారు. ఐదెకరాల స్థలంలో ఉన్న ఉన్నత పాఠశాలలను గురుకులాలుగా అభివృద్ధి చేసి వాటిని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలోనే నడపాలని తెలిపారు.

పిడుగుపాటుకు ఆవు మృతి

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన వీరగోని శ్రీనివాస్ కు చెందిన ముర్రాజాతి ఆవు పిడుగు పడి మృతి చెందినది, సుమారు దాని విలువ లక్ష రూపాయలు ఉంటుందని ,తనకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వీరగోని శ్రీనివాస్ కోరారు.

జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

-డా. కపూర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

జాతీయ డెంగ్యూ దినోత్సవం
16th May 2024
THEME - CONNECT WITH COMMUNITY, CONTROL DENGUE
NCVBDC

జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా నేరేడుమెట్ ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర డాక్టర్ కపూర్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి నుండి వీధులలో దోమలను అరికట్టే విధానాల స్లొగన్స్ ,ఆరోగ్యమే - మహాభాగ్యం దోమ పుట్టరాదు- దోమ కుట్టరాదు - ఆరోగ్యశాఖ పంతం - దోమల అంతం - ఫ్రైడే -ఫ్రైడే అపరిశుభ్రత ఉంచుకోకు -రోగాలు కొని తెచ్చుకోకు

దోమ తెరలు వాడండి - దోమకాటు నివారించండి. దోమ కాటు వద్దు- దోమ తెర ముద్దు ప్రతి శుక్రవారం- డ్రై డే పాటించండి అని చెప్పుకుంటూ ర్యాలీ నిర్వహించినటు ఆమె అన్నారు.ఈ డెంగు వ్యాధి ఎడిస్ ఈజిప్ట్ దోమ కాటు వలన వస్తుందని చెప్పారు.

డెంగు లక్షణాలు

అకస్మాత్తుగా తీవ్రమైన జ్వరం రావడం , తీవ్రమైన తలనొప్పి, కల్లా వెనుక భాగంలో తీవ్రమైన నొప్పి, కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు, ఆకలి మందగించడం, శరీరం మీద దద్దుర్లు రావడం, వికారం, వాంతులు కావడం, చికెన్ గన్యాలు జాయింట్ పెయింట్స్ ఎక్కువ ఉంటాయి ఆమె తెలిపారు.

డెంగ్యూ జ్వరంలో ప్రాణాంతక రక్తస్రావం-దాని లక్షణాలు

పైన చెప్పిన డెంగ్యూ జ్వరము లక్షణాలు తీవ్రమైన కడుపునొప్పి, మనసి చల్ల బడి పోవడం , పాలి పోయినట్లు ఉండడం, వాంతులు , నిద్రలేమి , అధిక దాహం , నాడి బలహీనంగా ఉండటం, శ్వాస కష్టంగా ఉండటం, పిల్లల్లో ఎప్పుడూ ఏడుస్తూ ఉండడం పై లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ ని సంప్రదించాలని ఆమె అన్నారు.వ్యాధికారక దోమలు కుట్టిన ప్రతి మనిషి బాధితుడే, వ్యాధి వచ్చే అవకాశం పిల్లల్లో ఎక్కువగా ఉంటుంది.

ఈ దోమ నల్లటి శరీ రంతోటీ , తెల్లని చారులు కలిగి ఉంటుంది. దీనిని టైగర్ దోమ అని కూడా అంటారు. ఇది పగటి పూట కుడుతుంది. ఎక్కువగా ఉదయము, మధ్యాహ్నము కుడుతుంది.

ఈ దోమలు ఎక్కువగా ఎక్కడ అభివృద్ధి చెందుతాయి.

ఈ దోమలు చల్లగా, చీకటిగా ఉండే ప్రదేశాలలో, నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో, మంచినీటిలో అభివృద్ధి చెందు తాగి అని తెలియజేశారు. (ఎక్కువగా ఇంటి పరిసరాలలో). ఈ దోమ పగటి పూట మాత్రమే కుడుతుంది. అందువలన స్కూలు పిల్లలు, ఉపాధ్యాయులు, స్కూలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలి. గ్రామాలలో ఇండ్లు చుట్టు, పరిసరాలు పరిశ్రమంగా ఉంచు కున్నట్లయితే దోమలు పెరగవు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు,పీహెచ్ఎం, ఏఎన్ఎంలు మంగ,అమృత,జగదాంబ, లక్ష్మి,కవిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనగామలో లైసెన్స్ లేని మెడికల్ షాప్

-జనగామలో లైసెన్స్ లేని మెడికల్ షాప్
సిరిసిల్లలో తప్పుడు ప్రకటనలతో అమ్మకాలు
- హైదరాబాద్‌లో కాలం చెల్లిన ఆహారపదార్థాలు
- డీసీఏ, ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో వెల్లడి

హైదరాబాద్ :

రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్ కంట్రోల్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో లైసెన్స్ లేకుండా మెడికల్ షాపుల నిర్వహణ, పలు రోగాలకు పని చేస్తాయంటూ తప్పుడు ప్రకటనలో ఆయుర్వేద మందుల అమ్మకాలు, కాలం చెల్లిన ఆహార పదార్థాల వినియోగం వంటి బయటపడుతున్నాయి. ఒకవైపు కల్తీ ఆహారంతో ఆరోగ్యాన్ని చెడగొడుతుంటే మరో వైపు కనీసం ఆ రోగాన్ని నయం చేసుకునేందుకు తగిన మందులు వేసుకునేందుకు కూడా అవకాశం లేకుండా అందులోనూ కల్తీని జొప్పిస్తున్నారు.

జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం, చీటూర్ గ్రామంలో శ్రీ వినాయక మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్‌ను కె.రాజేశ్ కుమార్ చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్నట్టు డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించారు.ఆ మెడికల్ షాప్‌లో ఉన్న రూ.36 వేల విలువైన 49 రకాల ఔషధాలను సీజ్ చేశారు. అందులో యాంటిబయాటిక్స్, స్టెరాయిడ్స్, యాంటీ-అల్సర్ తదితర ఔషధాలున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సిరిసిల్ల జిల్లాలోని ఒక మెడికల్ షాపులో ఆయుర్వేద ఔషధం షిలజిత్ టాబ్లెట్స్‌పై మూత్రపిండాల్లో రాళ్లు, ఊబకాయానికి చికిత్స అంటూ తప్పుదోవ పట్టిస్తూ మార్కెటింగ్ చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. వీటిని విజయవాడకు చెందిన మన్ ఫర్ ఆయుర్వేదిక్ డ్రగ్స్ తయారు చేస్తున్నది. చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నారు.

హైదరాబాద్ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. జూబ్లిహిల్స్‌లోని 36 డౌన్ టౌన్ బ్ర్యూ పబ్‌లో రూ.4,000 విలువైన ఆహార పదార్థాలు గడువు తీరినవి ఉన్నట్టు గుర్తించారు. అదే విధంగా మాకౌ కిచెన్ అండ్ బార్‌లో రూ.4,970 విలువైన కాలం చెల్లిన ఆహార పదార్థాలను పట్టుకున్నారు. జూబ్లిహిల్స్‌లోని నేచురల్స్ ఐస్ క్రీమ్‌లో సరైన లేబులింగ్ లేకుండా ఐస్ క్రీంను రిఫ్రిజిరేటర్ లోపల స్టీల్ కంటైనర్లలో నిల్వ ఉంచుతున్నట్టు గుర్తించారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు అధికారులు తెలిపారు.

అంగన్వాడీ టీచర్ సుజాత మృతిపై వీడనున్న మిస్టరీ..

-పగడ్బందీగా, చాకచక్యంగా
వ్యవహరిస్తున్న తాడ్వాయి పోలీసులు

తాడ్వాయి: ప్రజా గొంతుక న్యూస్/

మండలంలోని కాటాపూర్ 3వ అంగన్వాడి సెంటర్ టీచర్ రడం సుజాత హత్య పెద్ద సంచలనంగా మారింది. అనేక అనుమానాలు వ్యక్తం కావడంతో ములుగు జిల్లా ఎస్పీ శబరిస్ ఆదేశాల మేరకు పస్రా సీఐ శంకర్, తాడ్వాయి స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి లు వచ్చి విచారణ చేపట్టారు. సమగ్ర దర్యాప్తు చేశారు. పలు అంశాలు వెలువడ్డాయి. హత్యకు సంబంధాలు ఉన్న సరిహద్దు ఏటూర్ నాగారం మండలానికి చెందిన ఇద్దరినీ, ఇంకొకరిని ముగ్గురిని పోలీస్ స్టేషన్లో విచారిస్తున్నట్టు తెలిసింది. అంగన్వాడి టీచర్ సుజాత మృతిపై మిస్టరీ వీడనుంది. నేడు రేపు మీడియా ఎదుట వివరాలు వెల్లడించేందుకు పోలీసు ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేసుకున్నారు.

పోలీసులు ముమ్మరంగా విచారణ..

హత్య జరిగిన అతి తక్కువ సమయంలోనే 12 గంటల లోపు పూర్తి సమాచారం సేకరించినట్లు తెలిసింది. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పసర సిఐ శంకర్ తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి నిర్విరామ కృషి చేశారు. హత్య జరిగిన బుధవారం సాయంత్రం కాటాపూర్ మూడో సెంటర్ కేంద్రాన్ని, ఆ బజారులోన సమస్యలను అక్కడి పరిస్థితులను పరిశీలించి, విచారణ చేపట్టారు. అన్నారం పెట్రోల్ బంక్ సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా, ఫోన్ కాల్ హిస్టరీ ఆధారంగా ఎటునాగారం మండలం రొయ్యూరు గ్రామానికి చెందిన ఇద్దరిని, మరొకరిని స్టేషన్ కు తీసుకొచ్చి విచారిస్తున్నారు. చనిపోయిన రోజు, ముందు రోజు, మృతి చెందిన తర్వాత ఏం జరిగింది అన్నదానిపై అడిగి తెలుసుకున్నారు. ఏది ఏమైనా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పసర సీఐ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తన పోలీస్ బలగాలతో నిరంతర నిర్విరామ కృషితో అతి త్వరలో కేసు మిస్టరీ వీడనుంది.

పాఠశాలల పున: ప్రారంభం నాటికి

విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ జరగాలి: కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్/ :

పాటశాలలు పున.ప్రారంభం నాటికి విద్యార్థులకు ఏకారుప దుస్తులు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణీ జరిగేలా చూడాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గురువారం కాటారం మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళ సంఘ సభ్యులు కుదుతున్న విద్యార్థుల ఏక రూప దుస్తుల కుట్టు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫామ్ లు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మండలంలోని మొత్తం 49 మండల పాఠశాలలకు గాను 901 మంది బాలురు, 988 మంది బాలికలతో కలిపి మొత్తం 1889 విద్యార్థులకు 3,878 యూనిఫామ్ లు తయారీకి జీవన జ్యోతి మండల సమాఖ్య సబ్యులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇట్టి యూనిఫాంల తయారీ జూన్ 10 వ తేదీలోగా అందించాలని, జూన్ 12 నుండి పాఠశాలలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో జూన్10 వ తేదీ లోపు బాల, బాలికలకు యూనిఫామ్ లను అందించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. శిక్షణ పొందిన సమాఖ్య మహిళ సభ్యులు విద్యార్థుల కొలతల ఆధారంగా యూనిఫాంలను కుట్టాలని అన్నారు.

యునిఫామ్ తయారీలో నాణ్యమైన మెటీరియల్ వినియోగించాలని సూచించారు. యూనిఫామ్ ధరించిన పిల్లలు నూతన ఉత్సాహంతో, తేజరిల్లేలా అంత ఖచ్చితంగా విద్యార్థులకు దిద్దినట్లు తయారు చేయాలన్నారు. పాఠశాలల విద్యార్థుల సంఖ్య ఆధారంగా కొలతలు 5 గురు చొప్పున భిన్నమైన సైజ్ కొలతలు బేరుజు చేసుకొని మరి బిగుతుగా కాకుండా వదులుగా ఉండే విధంగా యూనిఫామ్ లను కుట్టాలని సమాఖ్య సభ్యులకు కలెక్టర్ సూచించారు. ఈ సీజన్ పూర్తి అవగానే మహిళ గ్రూప్ సబ్యులకు చేయూత కలిపించడానికి ప్రభుత్వ పరమైన యూనిఫామ్ ల తయారీని ప్రభుత్వం మహిళ సంఘాలకు అప్పగించే ఆలోచనలో ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా యూనిఫామ్ ల తయారీ విధానాన్ని, బట్ట నాణ్యతను పరిశీలించి మహిళా సమాఖ్య సబ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నరేష్, తహసిల్దార్ నాగరాజు, ఎం పి డి ఓ బాబు, ఎంపిఓ ఉపేంద్రయ్య, యూనిఫామ్ కుట్టు శిక్షకురాలు వనిత, జీవన జ్యోతి మండల సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కాటారం మండలంలోని పోతులవాయి, బయ్యారం గ్రామాల్లో ఎం పి పి యస్ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్12 వ తేదీన పాఠశాలలు ప్రారంభం కానున్నందున పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. పనుల్లో నాణ్యత పాటించాలని, పనుల్లో పెండింగ్ ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. పనులు నిరంతరయంగా జరిగేందుకు ఇప్పటికే 20 శాతం నిధులు విఓ, వివోఓ జాయింట్ అకౌంట్లో జమ చేశామని అన్నారు. నిధుల కొరత లేనందున చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేసి అంచనా వ్యయాన్ని సంబంధిత ఎంపిడిఓలకు అందచేయాలని తద్వారా మిగిలిన మొత్తాన్ని మీ బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని సంబంధిత విఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాబు, పంచాయతీ రాజ్ డి ఈ సాయిలు, రెండు గ్రామాల విఓ లు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు

-త్వరలో ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు
టెట్ లేకుండా ప్రమోషన్ ఇవ్వాలన్న హైకోర్టు
- ఈసీ అనుమతితో ప్రక్రియ చేపట్టనున్న విద్యాశాఖ
-షెడ్యూల్‌పై కసరత్తు ప్రారంభించిన అధికారులు

హైదరాబాద్:

ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. 2010, ఆగస్టు 23 కంటే ముందుగానే నియామకమైన టీచర్లకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) లేకుండా పదోన్నతులు ఇవ్వాలంటూ హైకోర్టు ఇటీవల మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసిన విషయం తెలిసిందే. ఇంకోవైపు ప్రధానోపాధ్యా యులు, పాఠశాల స్థాయి మారిన సందర్భంలోనే టెట్ అవసరమంటూ జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ) వివరణ ఉత్తర్వులను విడుదల చేసింది. దీంతో ఉపాధ్యాయ పదోన్నతులకు ఉన్న ఆటంకాలన్నీ తొలగిపోయాయి. ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల ప్రక్రియను త్వరలోనే చేపట్టే అవకాశమున్నది. ఈ దిశగా పాఠశాల విద్యాశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. పదోన్నతులు, బదిలీలకు సంబంధించిన షెడ్యూల్ రూపకల్పనలో ఉన్నారు.

అయితే రాష్ట్రంలో ఈనెల 13న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలకు సంబంధించి ఎన్నికల కమిషన్ (ఈసీ) అనుమతి తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ఈసీ నుంచి ఆమోదం లభించగానే షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశమున్నది. అయితే మల్టీజోన్-2 పరిధిలో ప్రభుత్వ ప్రధానోపాధ్యా యులకు, మల్టీజోన్-1 పరిధిలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెడ్మాస్టర్ (జీహెచ్‌ఎం) గ్రేడ్-2 జీహెచ్‌ఎం పదోన్నతులను కల్పించిన విషయం తెలిసిందే. హైకోర్టు ఆదేశాలతో మల్టీజోన్-2 పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల జీహెచ్‌ఎం పదోన్నతులు నిలిచిపోయాయి.

ఇప్పుడు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టేందుకు అవకాశమున్నది. స్కూల్ అసిస్టెంట్ నుంచి జీహెచ్‌ఎం పదోన్నతులు, సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) నుంచి స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు చేపట్టాలి. ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలకు బదిలీలు నిర్వహించాలి. సీనియార్టీ జాబితా సిద్ధంగా ఉందనీ, వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పిస్తే వీలైనంత త్వరగానే పదోన్నతుల ప్రక్రియ పూర్తవుతుందని ఉపాధ్యాయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ఈసీ అనుమతి లభించగానే పదోన్నతులు, బదిలీల షెడ్యూల్‌ను విద్యాశాఖ విడుదల చేయనుంది.

పాఠశాలల పున:ప్రారంభానికి ముందే సమస్యలు పరిష్కరించాలి : విద్యాశాఖ కార్యదర్శికి యూఎస్‌పీసీ, జాక్టో వినతి

ఉపాధ్యాయుల పదోన్నతులకు న్యాయపరమైన ఆటంకాలు తొలగిపోయినందున పదోన్నతులు, బదిలీలు, బదిలీ అయిన వారి విడుదలకు ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకుని వీలైనంత త్వరగా షెడ్యూల్‌ను విడుదల చేసి పాఠశాలల ప్రారంభం నాటికి పూర్తి చేయటానికి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అంగీకరించారని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ), ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) తెలిపాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కలిసి విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శితో చర్చించి నిర్దిష్టమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించి వెంటనే విద్యాశాఖ కార్యదర్శికి సీఎం ఫోన్ చేసి ఆదేశించారు. ముఖ్యమంత్రి సూచన మేరకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, యూఎస్‌పీసీ, జాక్టో నాయకులు కె జంగయ్య, వై అశోక్ కుమార్, టి లింగారెడ్డి, జి సదానందం గౌడ్, ఎం రాధాకృష్ణ, యు పోచయ్య, కొమ్ము రమేశ్, కె కృష్ణుడు, జాడి రాజన్న, బి కొండయ్య, ఎస్ హరికృష్ణ, జె వెంకట్రావ్, చావ రవి, పి నాగిరెడ్డి, ఎం సోమయ్య, వి శ్రీను నాయక్, గీతాంజలి, వెంకన్న, లక్ష్మారెడ్డి గురువారం మధ్యాహ్నం సచివాలయంలో బుర్రాం వెంకటేశాన్ని కలిసి చర్చలు జరిపారు. 2010, ఆగస్టు 23కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్‌తో నిమిత్తం లేకుండా పదోన్నతులివ్వాలంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని వారు తెలిపారు. ప్రధానో పాధ్యాయులకు, పాఠశాల స్థాయి మారిన సందర్భంలో మాత్రమే టెట్ అవసరమంటూ ఎన్‌సీటీఈ వివరణ ఉత్తర్వులు ఇచ్చిందని పేర్కొన్నారు. పదోన్నతులకు గల ఆటంకాలన్నీ తొలగిపోయాయని వివరించారు. ఎన్నికల సంఘం అనుమతి తీసుకుని బదిలీ అయి రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేస్తామని విద్యాశాఖ కార్యదర్శి హామీ ఇచ్చారని తెలిపారు. మోడల్ స్కూళ్లు, ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పునః ప్రారంభంలోగా చేపడతా మన్నారని పేర్కొన్నారు. సీఎం సూచన మేరకు ఆయా శాఖల అధికారులతో మాట్లాడతానన్నారని తెలి పారు. పాఠశాలల్లో సర్వీసు పర్సన్ల నియామకం, ఉచిత విద్యుత్తుపై నిర్ణయం తీసుకున్నామన్నారని పేర్కొన్నారు. పర్యవేక్షణాధికారుల పదవుల భర్తీపై న్యాయ సలహాలు తీసుకుని ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామని వెల్లడిం చారని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యా యులను, సంఘ నాయకులు ప్రేరేపించాలని సూచించారని పేర్కొన్నారు. ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాలయాలను తలదన్నే రీతిలో ఉన్నాయనీ, అదే మోడల్‌ను తెలంగాణలో అమలు జరపాలనుకుంటు న్నామన్నారని వివరించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులను పాఠశాలల సందర్శనకు ఢిల్లీ తీసుకెళ్లే ఆలోచన ఉందన్నారని తెలిపారు.